



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 134 | గురువారం 15 - 1 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 134 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 15 THURSDAY January 2026 PAGES : 8 Rs :2-00


## కోడిపందాల్లో మైండ్ బ్లాంక్ అయ్యే బహుమతులు.. థర్, రాయల్ ఎన్‌ఫీల్డ్ !



అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో అత్యంత వైభవంగా జరుపుకునే 'పెద్ద పండుగ' సంక్రాంతి వచ్చేసింది. ఇది కేవలం పండుగ మాత్రమే కాదు, ప్రకృతికి, మూగజీవాలకు కృతజ్ఞత తెలుపుకునే రైతు పండుగ. ఊరు కానీ ఊరు వెళ్లిన వారంతా తమ సొంత గూటికి చేరుకోవడంతో పల్లెటూళ్లన్నీ కొత్త కళను సంతరించుకున్నాయి.సంక్రాంతి అనగానే మనకు గుర్తొచ్చేవి కొత్త బట్టలు, పిండివంటల ఘుమఘుమలు, గాలిపటాల ఎగురవేత, మరియు ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు. అయితే ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాల్లో (ముఖ్యంగా గోదావరి, కృష్ణా, గుంటూరు) ఈ సందడి మరో స్థాయిలో ఉంటుంది. అక్కడ పండుగ అంటేనే కోడి పందాలు. కోస్తా జిల్లాల్లో కోడి పందాలు అనేవి కేవలం ఆట మాత్రమే కాదు, ఒక ప్రాంతీయ సంప్రదాయంగా, ప్రతిష్టాత్మక వ్యవహారంగా మారిపోయాయి. చట్టపరమైన ఆంక్షలు ఉన్నప్పటికీ, ఏటా వీటి నిర్వహణ ఆగదు.పందెం కోళ్ల కోసం ప్రత్యేకంగా సిద్ధం చేసిన 'బరులు', వచ్చే అతిథుల కోసం ఏర్పాటు చేసిన డిజిటల్ సౌండ్ సిస్టమ్స్, డ్యాన్స్‌లు, మరియు రుచికరమైన ఫుడ్ స్టాల్స్‌తో ఆ ప్రాంతమంతా ఒక జాతరను తలపిస్తుంది. గతంలో కేవలం పురుషులకే పరిమితమైన ఈ పందాల్లో, ఇప్పుడు మహిళలు కూడా ఉత్సాహంగా పాల్గొంటూ లక్షల్లో పందెం కాయడం విశేషం.కోడి పందాలు అంటే సాధారణంగా జూదం అనే ముద్ర ఉంది. అయితే ఈసారి పశ్చిమ గోదావరి జిల్లా తాళ్లపూడి మండలంలో నిర్వాహకులు ఒక వినూత్న ప్రయోగానికి తెరలేపారు. పందాలను జూదంలా కాకుండా ఒక 'స్పోర్ట్స్ టోర్నమెంట్ల' మాదిరిగా నిర్వహిస్తున్నారు. ఇక్కడ బెట్టింగ్‌లకు బదులుగా, పందాల్లో గెలిచిన కోళ్ల యజమానులకు ఖరీదైన బహుమతులు అందిస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ టోర్నీలో, చివరి రోజు విజేతకు ఏకంగా మహీంద్రా థర్ వాహనాన్ని బహుమతిగా ప్రకటించారు. రెండో రోజు విజేతకు రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను ఆఫర్ చేస్తున్నారు.డబ్బులు పెట్టి జూదం ఆడటం వల్ల చాలా మంది నష్టపోతుంటారని, అలా కాకుండా ఒక క్రీడలా నిర్వహించి బహుమతులు ఇవ్వడం ద్వారా ఎవరూ ఆర్థికంగా నష్టపోకుండా పండుగను ఆస్వాదించవచ్చని నిర్వాహకులు చెబుతున్నారు.

## విశాఖ నుంచి మరిన్ని వందేభారత్ రైళ్లు ?





అమరావతి: ఏపీలోని ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఉన్న విశాఖపట్నం నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. తాజాగా ప్రపంచ స్థాయి ఐటీ కంపెనీలు నగరానికి క్యూ కడుతున్నాయి. ఇందులో గూగుల్ డేటా సెంటర్ తో పాటు ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి కంపెనీలు కూడా ఉన్నాయి. వీటితో పాటు విజయనగరం జిల్లాలో భోగాపురం ఎయిర్ పోర్టు అతి త్వరలో అందుబాటులోకి రాబోతోంది. ఈ నేపథ్యంలో విశాఖ నుంచి ప్రస్తుతం నడుపుతున్న వందే భారత్ (ఝుఅంవ ఎష్టుఖీత్) లతో పాటు కొత్త వాటి డిమాండ్ పెరుగుతోంది.విశాఖ నుంచి ఇతర ప్రాంతాలకు మరిన్ని వందే భారత్ లు నడపాలనే డిమాండ్ పెరుగుతోంది. దీంతో నగరానికి చెందిన ఉత్తర నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు స్పందించారు. ఈ మేరకు విశాఖ నుంచి మరిన్ని వందేభారత్ లు ప్రకటించాలని కోరుతూ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు లేఖ రాశారు. ప్రస్తుతం విశాఖలో ఉన్న ఎయిర్ పోర్టు కాస్తా ఈ ఏడాది జూన్-జూలై నాటికి భోగాపురానికి మారిపోతుందని, భవిష్యత్ అవసరాల దృష్టా మరిన్ని వందే భారత్ లు అవసరమవుతాయని ఆయన తెలిపారు.ఇందులో విశాఖ నుంచి విజయవాడ, హైదరాబాద్, తిరుపతి, బెంగళూరు, చెన్నైకు మరిన్ని వందే భారత్ లు నడపాలని రైల్వే మంత్రికి రాసిన లేఖలో విష్ణుకుమార్ రాజు కోరారు. ముఖ్యంగా విశాఖపట్నం-విజయవాడ మధ్య మరిన్ని రైళ్లు నడపాల్సిన అవసరం ఉందని విష్ణు గుర్తుచేశారు. దీనిపై రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించి మరిన్ని వందే భారత్ రైళ్లు ప్రకటిస్తే ఈ ప్రాంతంలో ప్రయాణికుల ఇబ్బందులు తీరనున్నాయి. ఇప్పటికే వందే భారత్ ల ప్రకటనల విషయంలో ముందున్న రైల్వే మంత్రి విశాఖకు కొత్త వందేభారత్ లు ప్రకటించడం లాంఛనమే అనే వాదన కూడా వినిపిస్తోంది.

## కేసీఆర్‌ను విమర్శించడానికి మేం అవసరం లేదు.. ఆమె చాలు: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పులమయం చేశారని ఆరోపణ**

**కేసీఆర్ చేసిన అప్పులను తీరుస్తున్నామన్న మంత్రి**

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి**

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీని, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శించేందుకు తాము అవసరం లేదని, ఆయన కుమార్తె, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సరిపోతారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేస్తే, వాటిని తమ ప్రభుత్వం తీర్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు.అప్పులు తీరుస్తూనే రాష్ట్ర అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కేసీఆర్ వల్ల పాలమూరుకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.80 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉండగా, రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే 90 శాతం పనులు ఎలా పూర్తవుతాయో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అబద్ధాలు చెప్పి మోసాలు చేయాలని చూస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని ఆయన ప్రశంసించారు. కేసీఆర్ మాత్రం ఏదో ఒకరోజు మాత్రమే పనుల కోసం సమయం కేటాయించారని విమర్శించారు. అందుకే అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పారని వ్యాఖ్యానించారు. వివిధ పథకాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు.మరో ఇరవై రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయని, ఆ ఎన్నికల్లో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు లేని పార్టీలకు ఓటు వేయడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని ఆయన అన్నారు. పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. 40 శాతం సర్పంచ్ స్థానాలను గెలిచామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెబుతున్నారని, పార్టీ గుర్తుతో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో గెలవాలని ఆయన సవాల్ విసిరారు.

## మహిళా ఐఏఎస్‌పై మీడియాలో కథనం.. తీవ్రంగా స్పందించిన సజ్జనార్



హైదరాబాద్:మహిళల, రాజకీయ నాయకుల ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. ఇటీవల ఓ మహిళా ఐఏఎస్ అధికారి, ఒక మంత్రిపై మీడియాలో వచ్చిన కథనాలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ అంశంపై ఆయన స్పందిస్తూ, మీడియా ద్వారా మహిళల ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నాలను ఖండించాలని కోరారు.మహిళా అధికారులపై ఉద్దేశపూర్వకంగా దాడులు చేయడం ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు. ప్రజా జీవితంలో మహిళలను అవమానించడం క్రూరత్వమని, మహిళా ఉద్యోగులపై వ్యక్తిగత దూషణలు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి వ్యక్తిత్వంపై దాడి చేయడం అంటే వారి పురోగతిని అడ్డుకోవడమేనని పేర్కొన్నారు. మహిళలను గౌరవించని సమాజం భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని హెచ్చరించారు. భవిష్యత్తు అంతా మహిళలదేనని గుర్తెరగాలని ఆయన సూచించారు.

## శబరిమలలో కనులపండువగా మకరజ్యోతి దర్శనం... పులకించిన భక్తులు



న్యూఢిల్లీ : కేరళలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శబరిమలలో మకరజ్యోతి దర్శనం అశేష భక్తజన సందోహం మధ్య కనులపండువగా జరిగింది. మకర సంక్రాంతి పుణ్యదినమైన బుధవారం సాయంత్రం 6:30 గంటల తర్వాత పొన్నాంబలమేడు కొండపై మకరజ్యోతి మూడుసార్లు భక్తులకు దర్శనమిచ్చింది. ఈ అపురూప దృశ్యాన్ని తిలకించిన లక్షలాది మంది భక్తులు "స్వామియే శరణం అయ్యప్ప" అంటూ చేసిన శరణుఘోషతో శబరిగిరులు మార్మోగిపోయాయి.అంతకుముందు, పందళం రాజప్రాసాదం నుంచి తీసుకొచ్చిన పవిత్రమైన తిరువాభరణాలను అయ్యప్ప స్వామికి అలంకరించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక దీపారాధన నిర్వహించారు. ఆ వెంటనే పొన్నాంబలమేడు కొండపై దివ్యజ్యోతి కనిపించడంతో భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. మకరజ్యోతిని సాక్షాత్తు అయ్యప్ప స్వామి జ్యోతిర్మయ రూపంగా భక్తులు విశ్వసిస్తారు. ఈ జ్యోతిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోయి, కోరిన కోరికలు నెరవేరతాయని ప్రగాఢంగా నమ్ముతారు.మకరజ్యోతి దర్శనం సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు అధికారులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. రద్దీని నియంత్రించేందుకు కొండపైకి పరిమిత సంఖ్యలోనే భక్తులను అనుమతించారు. క్షేత్రానికి రాలేని భక్తుల కోసం పలు టీవీ ఛానెళ్లు, యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించాయి. ఏటా మకర సంక్రాంతి నాడు జరిగే ఈ వేడుక కోసం దేశ నలుమూలల నుంచి భక్తులు 41 రోజుల కఠిన దీక్షతో శబరిమలకు చేరుకుంటారు.

## ములుగు జిల్లాను తొలగిస్తున్నారని ప్రచారం... స్పందించిన మంత్రి సీతక్క

- **ములుగు జిల్లాను తొలగిస్తారనే ప్రచారాన్ని విశ్వసించవద్దన్న మంత్రి**
- **పలు యూట్యూబ్ ఛానళ్ల ద్వారా జిల్లాపై తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని విమర్శ**
- **జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ**



హైదరాబాద్: ములుగు జిల్లాను తొలగిస్తున్నారంటూ జరుగుతోన్న ప్రచారంపై మంత్రి సీతక్క స్పందించారు. తెలంగాణలో ఇటీవల జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశం చర్చకు దారి తీసింది. వివిధ జిల్లాలు రద్దవుతున్నాయంటూ ఆయా జిల్లాల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, ఈ ప్రచారాన్ని ఆయా జిల్లాలకు సంబంధించిన అధికార పార్టీ నాయకులు ఎప్పటికప్పుడు ఖండిస్తున్నారు. జనగామ జిల్లా రద్దవుతోందంటూ రెండు రోజుల క్రితం ప్రచారం జరగగా, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. తాజాగా ములుగు జిల్లాపై అలాంటి ప్రచారం సాగుతోంది.ములుగు జిల్లాను తొలగిస్తున్నారని జరుగుతోన్న ప్రచారాన్ని విశ్వసించవద్దని మంత్రి సీతక్క అన్నారు. పలు యూట్యూబ్ ఛానళ్ల ద్వారా జిల్లాపై తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీపై బురద జల్లేందుకే ఈ విధంగా ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జిల్లాల పునర్విభజన శాస్త్రీయంగా జరగలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. అందుకే మరోసారి జిల్లాల పునర్విభజన గురించి ముఖ్యమంత్రి మాట్లాడారని తెలిపారు. ములుగు జిల్లా అభివృద్ధిపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని ఆమె తెలిపారు. ఎందరో పోరాటాలు, త్యాగాల వల్ల ములుగు జిల్లా ఏర్పడిందని అన్నారు.

# తెలుగు ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి

## తెలుగు వారందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి

**రాయల్ జర్నలిజం (పర్చూరు), జనవరి 14:**మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, సొంత గ్రామాల పట్ల మనకున్న మమకారాన్ని ప్రతిబింబించే గొప్ప పండుగ సంక్రాంతి అని ఆయన పేర్కొన్నారు. తెలుగు జాతి ఐక్యతను, కుటుంబ బంధాలను మరింత బలపరిచే పండుగ సంక్రాంతి అని తెలిపారు. భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, పైరు పచ్చల కళకళలతో గ్రామీణ ప్రాంతాలు సంక్రాంతి శోభతో కళకళలాడుతున్నాయని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.దేదీప్యమానంగా వెలిగే భోగి మంటలు ప్రజలందరికీ కొత్త వెలుగులు, కొత్త ఆశలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నానని ఆయన అన్నారు. ఆశావహ దృక్పథంతో సాగే ప్రతి ఒక్కరి ఆలోచనలు సాకారం కావాలని, ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలని కోరారు. భోగి,



సంక్రాంతి, కనుమ పండుగలను రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆనందోత్సాహాలతో, ఐకమత్యంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం భోగభాగ్యాలతో తులతూగుతూ, ఆరోగ్యం--ఆనందాలతో జీవించాలని, ఈ సంక్రాంతి పర్వదినం రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుభిక్షం, శాంతి, సమృద్ధిని నింపాలని ఆయన ప్రార్థించారు.

# ప్రతి ఇంటా భోగభాగ్యాలు నిండాలని ఆకాంక్షించిన విన్నకోట

- బాపట్ల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు విన్నకోట సురేష్
- అఖండ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయి

**రాయల్ జర్నలిజం బాపట్ల జనవరి 14:** తెలుగువారి సంస్కృతికి ప్రతీక అయిన సంక్రాంతి పండుగ నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని బాపట్ల జనసేన పార్టీ నాయకులు, అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ఆకాంక్షించారు. బుధవారం సంక్రాంతి సంబరాల సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలకు, రైతన్నలకు, జనసైనికులకు వీరమహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ మన ఆచార వ్యవహారాలను కాపాడుకుంటూ, ప్రకృతిని గౌరవించే గొప్ప పండుగ సంక్రాంతి అని కొనియాడారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో నియోజకవర్గ మరింత అభివృద్ధి సాధిస్తుందని, నీ భద్దత చిత్తశుద్ధి కలిగిన నాయకుడు మన ఎమ్మెల్యేగా అవ్వడం మన నియోజకవర్గ ప్రజలు చేసుకున్న పుణ్యమని ఎమ్మెల్యే సేవలను కొనియా



డారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తాము నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవ్వడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.అఖండ ఫౌండేషన్ స్థాపించిన నాటి నుండి నియోజకవర్గంలో విద్య, వైద్యం సామాజిక సేవా రంగాల్లో ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. ఈ పండుగ పూట కూడా నిరుపేదల ముఖాల్లో చిరునవ్వు చూడాలనే లక్ష్యంతో ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని సురేష్ వెల్లడించారు. భవిష్యత్తులో బాపట్ల నియోజకవర్గ యువతకు ఉపాధి మార్గాలు చూపడానికి, నిరుపేద విద్యార్థులకు అండగా ఉండటానికి అఖండ ఫౌండేషన్ మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపడుతుందని ఆయన తెలిపారు. సంక్రాంతి సందర్భంగా పల్లెలు కళకళలాడుతున్నాయని, ఈ ఆనందం ఏడాది పొడవునా కొనసాగాలని ఆయన కోరుకున్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించి, ప్రతి రైతు కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# వైభవంగా గోదాదేవి కళ్యాణం ముగిసిన ధనుర్మాసం

**రాయల్ జర్నలిజం (వేటపాలెం), జనవరి 14:**వేటపాలెంలో పలు ఆలయాల్లో గోదాదేవి, రంగనాథ స్వామి కళ్యాణం మంగళవారం వైభవంగా నిర్వహించారు. స్థానిక ఆణుమల్లిపేటలోని రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలో భోగినాడు శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి లీలా కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసంలో గోదాదేవి నెల రోజుల పాటు రంగనాథస్వామిని ఆరాధించి మకర సంక్రమణం ముందు రోజైన భోగి నాడు స్వామివారిని వివాహమాడి భోగం పొందిందని అర్చకులు తెలిపారు. దీంతో భోగి పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత సతరించుకుంది. ముందుగా ఆలయ అర్చకులు దివి సీతారామ చక్రవర్తి, రాఘవేంద్ర సుధాపాణి ఆధ్వర్యంలో దేవస్థాన ప్రాంగణంలో సుదర్శన యాగాన్ని దంపతులచే నిర్వహించారు. అనంతరం ప్రసాద వినియోగం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రావూరిపేటలో,మండలంలోని రావూరిపేటలో



కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీరామ సేవా సంఘం ఆధ్వర్యంలో గోదాదేవి, రంగనాథ స్వామి కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గత 43 సంవత్సరాలుగా వంశ పారంపర్యంగా కళ్యాణం నిర్వహిస్తున్న శ్రీరాం గోవర్ధనరావు, లక్ష్మీకుమారిల ఇంటి వద్ద నుంచి కళ్యాణ నిర్వాహకులైన వారి కుమారులు బాలాజీ కృష్ణతేజ, హరిత దంపతులను కమిటీ ఆధ్వర్యంలో గ్రామోత్సవంగా దేవాలయం వద్దకు తీసుకువచ్చిన అనంతరం ఆలయ అర్చకులు అళహరి నరసింహమూర్తి వేద మంత్రోచ్ఛరణలతో కళ్యాణం వైభవంగా జరిపించారు. రాత్రి దేవేరులకు ఉయ్యాల సేవ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. పందిళ్ళపల్లిలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం నుంచి స్వామివారిని ఉభయ దేవేరులతో గ్రామోత్సవం నిర్వహించారు. వాసవీ దేవస్థానంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించి గోదాదేవి కళ్యాణం జరిపారు. అనంతరం భోగిపళ్ళు, బొమ్మల కొలువు జరిపారు. ఆలయ కమిటీల ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# పర్చూరు ఎస్సైగా గోపి బాధ్యతలు




**రాయల్ జర్నలిజం (పర్చూరు), జనవరి 14:**
పర్చూరు మండల ఎస్సైగా పులి గోపి బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. స్టేషన్లో పూజలు నిర్వహించుకున్నారు. అంతకు ముందు ఎస్ఐగా పని చేసిన జీవి చౌదరి పర్యవేక్షణలో పులి గోపి ట్రైనీ ఎస్ఐగా శిక్షణ పొందారు. ట్రైనింగ్ పొందిన పోలీస్ స్టేషన్లోనే ఎస్ఐ గా నియమితులయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# భోగి మంటలు జీవితంలో సరికొత్త కాంతులు రావాలి: ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 14:**
శ్రీ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి వారి దేవాలయం దగ్గర భోగి సందర్భంగా భోగి మంట వెలిగించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో తులతూగుతూ ఉండాలని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బుధవారం బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతికి ముందు రోజు జరుపుకునే వేడుక భోగి. ఈ భోగి భోగభాగ్యాలతో పాటు మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను అన్నారు. శీతాకాలపు చల్లటి గాలులను పీల్చుతూ వెలిగించే భోగి మంటలు మీ జీవితంలో సరికొత్త కాంతులు తీసుకురావాలన్నారు. భోగిమంటల్లో ఏవిధంగా పాతదనం కాలిపోయిందో, మీ జీవితంలో కూడా ఆటంకాలన్నీ తొలగిపోయి సకల శుభాలు జరగాలి. మీరు తలపెట్టిన ప్రతి పనిలో విజయం సాధించాలని కోరుకుంటూ అందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గొల్లపల శ్రీనివాసరావు, భీమా వెంకట కోటేశ్వరరావు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చివుకుల దుర్గాప్రసాద్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఒంగోలు జాతి ఎడ్ల బండలాగు పోటీలు ప్రారంభం



రాయల్ జర్నలిజం (పర్చూరు), జనవరి 14:
సంక్రాంతి సంబరాలలో భాగంగా అన్నంభట్లవారి పాలెం గ్రామంలో 38వ జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న ఒంగోలు జాతి ఎడ్ల బండలాగు పోటీలను ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ప్రారంభించారు. బండలాగు పోటీలు ఉత్సాహభరితంగా సాగినాయి. మంగళవారం రాత్రి సబ్ జూనియర్ విభాగంలోని కోడెలకు పోటీలు నిర్వహించగా 9 జతల కోడెలు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కోడేలు నిర్ణయిత సమయంలో 16 క్వింటాళ్ల బండను లాగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నానాటికి అంతరించిపోతున్న ఒంగోలు జాతి పశు సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. వ్యయప్రాసలకు ఓర్చి గత 38 సంవత్సరాలుగా రైతులను పశుపోషకులను ప్రోత్సహించడానికి గ్రామానికి చెందిన నిర్వాహకులు పోటీలు నిర్వహించడం గొప్ప విషయ మన్నారు . పోటీలో పాల్గొంటున్న రైతులకు అభినందనలు తెలిపారు. సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు చెప్పారు. రాత్రి సమయంలో ఫ్లాట్ లైట్ కాంతుల్లో బండలాగుడు పోటీలు నిర్వహిస్తస్తుండతంతో చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో రైతులు, పశు పోషకులు పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గోరంట్ల భాస్కర రావు, అప్పలనేని శ్రీనివాసరావు, దొడ్డ వెంకటరావు, దండా నారాయణ రెఫరీగా వ్యవహరించారు. గురువారం జూనియర్ విభాగంలోని కోడెలకు పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొనకంచి సుబ్బారావు, మర్రి నాగేశ్వరరావు, గోరంట్ల వెంకట్రావు, సిహెచ్ భూషయ్య, శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా 16వ రాష్ట్ర స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

## రెండు విభాగాలలో పాల్గొన్న 30కి పైగా ఎడ్ల జతలు



**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 14:**
సంక్రాంతి సంబరాలలో భాగంగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో భీమావారిపాలెం కోదండ రామాలయం వారి నిర్వహణలో ఉత్సాహంగా జరిగిన సాంప్రదాయ ఎడ్ల బల ప్రదర్శన పోటీలు బుధవారం పట్టణ పరిధిలో మున్నంవారిపాలెం రహదారిలో అలపర్తి ఎంక్లేవ్ ఫ్లాట్స్ నందు నిర్వహించారు.ఈ పోటీలకు ముఖ్య అతిథిగా బాపట్ల డి.యస్.పి గోగినేని రామాంజనేయులు, పట్టణ సి.ఐ రాంబాబు హాజరైనారు.ఈ సందర్భంగా డిఎస్పి రామాంజనేయులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ఎటువంటి వివాదాలకు తావు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.కాపు సేవా సంఘం వారి ఆధ్వర్యంలో పాల్గొన్న ప్రతి ఎడ్ల జాతికి ఇత్తడి బిందె, బకెట్





బహుకరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమ నిర్వహణా కమిటీ రౌతు శ్రీనివాసరావు, ఆళ్ళ శ్రీనివాసరావు, ఇక్కుర్తి శ్రీనివాసరావు , ఇనపగోళ్ళ రంగారావు, కోటికలపూడి సురేష్, జిడుగు శ్రీనివాసరావు, భీమా నరసింహారావు, భీమా రాము, కత్తి రామకృష్ణ, రౌతు రామాంజనేయులు, అన్నం శ్రీనివాసరావు, ధూళిపాళ్ళ శ్రీనివాసరావు, భీమా శంకర్, ఆళ్ళ శివ తదితరులు ఉన్నారు.

# బాపట్ల పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మిన్నంటిన సంక్రాంతి సంబరాలు

**ఆకట్టుకున్న మహిళా పోలీసులు వేసిన రంగవల్లులు: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి**


**జిల్లా ప్రజలకు, మీడియా మిత్రులకు, పోలీస్ సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు: జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్**





**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 14:** ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రజలకు సూచించారు. తెలుగువారి అతిపెద్ద పండుగ, సంస్కృతికి ప్రతీక అయిన సంక్రాంతిని పురస్కరించుకుని బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సంక్రాంతి సంబరాలు - 2026 అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా కుటుంబ సమేతంగా విచ్చేసి వేడుకలలో పాల్గొన్నారు. నిత్యం శాంతిభద్రతల పరిరక్షణలో, కేసుల దర్యాప్తులో తలమునకలయ్యే పోలీస్ అధికారులు, సిబ్బంది, సంక్రాంతి వేడుకలలో తమ వృత్తిపరమైన ఒత్తిడిని పక్కన పెట్టి ఉత్సాహంగా ఈ సంబరాల్లో పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్ అంతా ఒక పల్లెటూరిని తలపించేలా ఎడ్లబండ్లు, రంగురంగుల రంగవల్లులు, డూడూబసవన్నల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, మహిళల కోలాట, చిన్నారుల భరతనాట్యం నృత్యాల ప్రదర్శన తదితర కార్యక్రమాలు అలరించాయి. భోగిమంటలు వేసి వాటి చుట్టూ మహిళలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. పండుగ శోభను రెట్టింపు చేస్తూ మహిళా పోలీస్ అధికారులు ,సిబ్బంది వేసిన రంగవల్లులు (ముగ్గులు) అందరినీ ఆకట్టుకున్నాయి. తెలుగు సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా గొబ్బెమ్మలు, హరిదాసులు, బసవన్నల చిత్రాలతో వేసిన ముగ్గులను ఎస్పీ, వారి కుటుంబ సభ్యులు స్వయంగా తిలకించి, వారి సృజనాత్మకతను మనసారా అభినందించారు. సంబరాలలో భాగంగా పోలీస్ అధికారులకు, సిబ్బందికి నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ పోటీలు అత్యంత ఉత్కంఠగా సాగాయి. చిన్నారులకు నిర్వహించిన పెయింటింగ్, మ్యూజికల్ చైర్స్, మహిళలకు నిర్వహించిన మ్యూజికల్ చైర్స్ పోటీలు ఆహ్లాదకరంగా సాగాయి. ఎస్పీ స్వయంగా దగ్గరుండి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. గెలుపోటముల కంటే టీమ్ స్పిరిట్ ముఖ్యమని ఈ పోటీలు నిరూపించాయి. జిల్లా ఎస్పీ తెలుగుదనం ఉట్టిపడే వస్త్రధారణలో ఎద్దుల బండి పై ప్రయాణించి అలరించారు. క్రీడాపోటీలను వీక్షించి విజేతలకు బహుమతులు అందజేశారు. బసవన్నలకు ఆహారం అందించారు. రంగవల్లుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరు విజేతలుగా ప్రకటించి అందరికి బహుమతులు అందజేశారు. అనంతరం క్యాంప్ ఫైర్ వెలిగించి అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ కుటుంబ సభ్యులందరూ ఒకే కుటుంబంలా కలిసి ఈ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సంక్రాంతి అనేది కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, దీని వెనుక ఎంతో లోతైన అర్థం ఉందని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ కష్టానికి ప్రతిఫలమని, శ్రమకు గుర్తింపు అని, కుటుంబ బాంధవ్యాలకు బలం చేకూర్చే పండుగని తెలిపారు. రైతు ఏడాది పొడవునా కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే శుభ తరుణం ఇదని, రైతులు, రైతు కూలీలతో పాటు అనేకమంది తమ శ్రమకు గుర్తింపుగా ఈ పండుగను జరుపుకుంటారని వివరించారు. తెలుగువారు దేశవిదేశాల్లో ఎక్కడ ఉన్నా సరే, సంక్రాంతికి తమ స్వస్థలాలకు చేరుకుని మన సంస్కృతి సంప్రదాయాలను మేళవిస్తూ, రేపటి తరాలకు వాటి విలువలను తెలియజేసేలా ఈ పండుగను జరుపుకుంటారని కొనియాడారు. ఇతర శాఖల విధులతో పోలిస్తే పోలీస్ శాఖలో విధులు చాలా విభిన్నంగా ఉంటాయని, రాత్రనక పగలనక శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 24 గంటలు నిరంతరం విధులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పండుగలు, వేడుకలు లేదా కుటుంబంలో ముఖ్యమైన కార్యక్రమాలు ఉన్నప్పటికీ, వాటన్నింటినీ పక్కన పెట్టి ప్రజా భద్రతకే తాము ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఇలా నిరంతరం సమాజం కోసం పని చేసే క్రమంలో ఉండే ఒత్తిడి నుండి కొద్దిపాటి విరామం పొందడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల నుండి వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బంది, మహిళా పోలీసులు ఉదయం నుండి ఈ సంక్రాంతి సంబరాల్లో పాల్గొని ఆటలు, కోలాటం, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల నృత్యాలతో అలరించడం పాత మధుర స్మృతులను, పల్లెటూరి వాతావరణాన్ని గుర్తుకు తెస్తున్నాయని తెలిపారు.ప్రస్తుతం మనమంతా సాంకేతిక యుగంలో వేగంగా ముందుకు వెళ్తున్నామని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ అభివృద్ధి చెందడం ఎంత ముఖ్యమో, మన సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను మరువకుండా ఉండటం కూడా అంతే ముఖ్యమని సూచించారు. పండుగల ఉద్దేశాలను గ్రహించి అందరూ కూడా కుటుంబ బాంధవ్యాలను బలోపేతం చేసుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలన్నారు. అదేవిధంగా, బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం నేర నియంత్రణలో, శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజలకు చేరువయ్యేలా అనేక కార్యక్రమాలు చేపట్టడంలో సమర్థవంతంగా పనిచేస్తోందని, రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో పనిచేస్తారని ఆశిస్తున్నానని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖలోని హోంగార్డు నుండి ఉన్నత స్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ ఐక్యతతో, పరస్పర గౌరవంతో సమిష్టిగా పనిచేసి జిల్లా పోలీస్ ఖ్యాతిని పెంపొందించాలని కోరారు. ఈ సంక్రాంతి పండుగ మనందరిలో కొత్త ఉత్సాహాన్ని, మంచి ఆలోచనా శక్తిని నింపాలని, రాబోయే రోజుల్లో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ బాపట్ల జిల్లా ప్రజానీకానికి మరింత చేరువవుతూ రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా నిలవాలని ఆకాంక్షించారు. పోలీస్ సిబ్బంది 24 గంటలు విధి నిర్వహణలో ఉండటానికి వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ఉందని, వారి మద్దతును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలను, ఆరోగ్యాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఎస్పీ జిల్లా ప్రజలకు, పాత్రికేయులకు ప్రత్యేకంగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నూతన కాంతులు, సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాల మేలవింపుతో కుటుంబసభ్యులు, ఇంటిల్లిపాది సంతోషంగా సంక్రాంతి పండుగను నిర్వహించుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికెళ్లకుండా మకర సంక్రాంతి ఆనందంగా జరుపుకోవాలని తెలియజేశారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని బంధువుల ఇళ్లకు, స్వగ్రామాలకు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రజలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల ఏదైనా అనుకోని ప్రమాదం చోటు చేసుకున్న ప్రాణాపాయం నుండి బయటపడే అవకాశం ఉంటుందన్నారు. మీ నిర్లక్ష్యం విలువ మీ కుటుంబాలలో తీరని లోటు మిగిల్చే అవకాశం ఉందని గుర్తించాలన్నారు. ప్రయాణాలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉంటూ రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. జూద క్రీడలకు దూరంగా ఉంటూ సాంప్రదాయ క్రీడలను నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, రేపల్లె, సీసీఎస్, ఏ.ఆర్ డిఎస్పీలు, జిల్లాలోని సిఐలు, ఎస్.ఐలు, మహిళా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కామారెడ్డి, హన్మకొండ జిల్లాల్లో 600 కు పైగా వీధి కుక్కలు మృతి..!



హైదరాబాద్: కామారెడ్డి, హన్మకొండ జిల్లాల్లో దాదాపు 600లకు పైగా వీధి కుక్కలు మృతి చెందాయి. విషం పెట్టి ఈ కుక్కలను చంపినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పలు గ్రామాల సర్పంచ్ లు, ఇతరులు మొత్తం 15 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వీధి కుక్కలను చంపినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. విషంతో కూడిన ఇంజెక్షన్ లు, గుళికలు ఇవ్వడంతోనే వీధి కుక్కలు మృతి చెందినట్లు స్పష్టం అవుతోంది.కామారెడ్డి, హన్మకొండ జిల్లాల్లో దాదాపు 600 లకు పైగా వీధి కుక్కలు మృతి చెందడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి పోలీస్?స్టేషన్? పరిధిలోని పలు గ్రామాల్లో వీధి కుక్కలను చంపిన ఘటన తీవ్ర కలకలం రేపింది. పాల్వంచ మండల కేంద్రంతో పాటు ఫరీద్ పేట్, బండరామేశ్వర్ పల్లి, భవానీపేట, వాడి తదితర గ్రామాల పరిధిలోని దాదాపు 600 లకు పైగా వీధి కుక్కలను చంపేశారు. ఇంజెక్షన్ లు, గుళికలు ఇచ్చి వీటిని హతమార్చారు. ఇటీవల ఎన్నికైన సర్పంచ్ లు.. తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వారి ఆధ్వర్యంలోనే ఈ చర్య జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఈ క్రమంలో జంతు హక్కుల కార్యకర్తల ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఐదుగురు సర్పంచ్ లపై కేసులు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు. శునకాలను పాతిపెట్టిన ప్రాంతాలను గుర్తించారు. వాటి కళేబరాలను వెలికితీసి పంచనామా నిర్వహించారు. మరోవైపు ఈ ఘటనకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు వీధి కుక్కల అంశంలో ఇటీవల సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కుక్కల దాడిలో గాయపడినా లేదా మరణించిన వారి కుటుంబాలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే పరిహారం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు వీధి కుక్కల నియంత్రణలో నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీ చేసింది.

# నోటీసులు ఇస్తే సరిపోతుంది కదా... ఇంత దౌర్జన్యం అవసరమా?: కేటీఆర్

- **తెలంగాణలో ముగ్గురు జర్నలిస్టులను పోలీసులు కిడ్నాప్ చేశారన్న కేటీఆర్**
- **రాజ్యాంగ హక్కులను రేవంత్ సర్కార్ కాలరాస్తోందని తీవ్ర ఆరోపణ**
- **ఇదేనా మీ 'మొహబ్బత్ కీ దుకాన్ అంటూ రాహుల్ గాంధీకి ప్రశ్న**
- **మీడియాపై దాడులు రేవంత్ పాలనకు నిదర్శనమని విమర్శ**
- **బెయిల్ వచ్చే సెక్షన్లకే ఇంత దౌర్జన్యమా అని నిలదీత**




హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ముగ్గురు జర్నలిస్టులను పోలీసులు అపహరించారని ఆరోపిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మీడియాపై దమనకాండ కొనసాగుతోందని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ఆయన ఘాటుగా స్పందించారు."రాహుల్ గాంధీ గారూ.. మీరు నడుపుతున్న 'మొహబ్బత్ కీ దుకాన్ తెలంగాణ శాఖ, పౌరుల రాజ్యాంగ హక్కులను ఎలా కాలరాస్తోందో గమనిస్తున్నారని ఆశిస్తున్నా" అని కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. మంగళవారం రాత్రి రాష్ట్ర పోలీసులు ముగ్గురు జర్నలిస్టులను అపహరించారని, ఒకరి ఇంటి తలుపులు బద్దలుకొట్టి మరీ లోపలికి ప్రవేశించారని ఆరోపించారు.కేవలం బెయిల్ ఇవ్వదగిన సెక్షన్లు ఉన్న కేసులో, బీఎన్ఎస్ సెక్షన్ 35 ప్రకారం నోటీసులు ఇస్తే సరిపోయేదానికి ఇంత దౌర్జన్యం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. మీడియా, డిజిటల్ మీడియాపై ఈ తరహా అణచివేత ధోరణి ఇప్పుడు రేవంత్ రెడ్డి పాలనకు ఒక నమూనాగా మారిందని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో భోగి మంటలు భక్తిశ్రద్ధలతో వేడుకలు

హసన్‌పర్తి పాత మార్కెట్‌లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో భోగి పర్వదినం సందర్భంగా ఈరోజు ఉదయం 5:15 గంటలకు భోగి మంటలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చారణ మధ్య ఆలయ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్ ఆవు పిడుకలు, ఆవు నెయ్యి వేసి కర్పూరంతో భోగి మంటలను వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్ మాట్లాడుతూ, మనలోని చెడును విడనాడి మంచి మార్గంలో నడుస్తూ భోగభాగ్యాలతో, సిరిసంపదలతో భోగిమంటల వెలుగులా విరాజిల్లాలని ఆకాంక్షించారు. ఉత్తరాయణ కాలంలో సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే సందర్భంగా మకర సంక్రాంతి పండుగను జరుపుకోవడం ఆనవాయితీ అని తెలిపారు.చిన్నారులు, పెద్దలు భోగి మంటల సాక్షిగా పాటలు పాడుకుంటూ ఉత్సాహంగా పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరి శేషవేణి, కనపర్తి రాధమ్మ, తోట వసంత, కందుకూరి రమాదేవి, తోట అరుణ, గౌరిశెట్టి వెంకటనర్సమ్మ, కళ్యాణి, గంట కృష్ణ, కనపర్తి అశోక్ తదితరులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

# పట్టపగలు దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్‌రాష్ట్ర ముఠా అరెస్ట్



15 తులాల బంగారం, 5.5 తులాల వెండి, రూ.16 లక్షలు స్వాధీనం పట్టపగలు ఇండ్ల తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న పశ్చిమ బెంగాల్‌కు చెందిన అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను బుధవారం సీసీఎస్, కేయూసీ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో అరెస్ట్ చేసినట్లు పోలీసులు మీడియాకు తెలిపారు. ఈ ముఠా నుంచి 15 తులాల బంగారు నగలు, 5.5 తులాల వెండి నగలు, రూ.16 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.అరెస్టైన నిందితులు:ఫిరోజ్ షేక్ (తండ్రి: లాలూ షేక్), వయసు 37సుక్ చంద్ (తండ్రి: జాఫర్ షేక్), వయసు 33యామీన్ (తండ్రి: సలీం షేక్), వయసు 36వీరందరూ ముజ్‌పార్ గ్రామం, బేలదంగా తాలూకా, ముర్షిదాబాద్ జిల్లా, పశ్చిమ బెంగాల్‌కు చెందినవారని తెలిపారు.పరారీలో ఉన్న నిందితుడు: ఫిరోజ్ షేక్ (తండ్రి: లేట్ అజ్గర్ షేక్), వయసు 24, ముజ్‌పార్ గ్రామం, పశ్చిమ బెంగాల్.నిందితులు మద్యం, హెరాయిన్ తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడి, జల్సాల కోసం సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో పట్టపగలు ఇండ్ల తాళాలు పగలగొట్టి బంగారు--వెండి నగలు దొంగిలించి విక్రయిస్తున్నారని పోలీసులు తెలిపారు. వీరు గతంలో పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర రాష్ట్రాల్లోనూ దొంగతనాలకు పాల్పడి, అక్కడి పోలీసులచే అరెస్టై జైలుకు వెళ్లిన చరిత్ర ఉందన్నారు.రెండు నెలల క్రితం పశ్చిమ బెంగాల్ ముజ్‌పార్ పోలీసులు వీరిని అరెస్టు చేసి జైలుకు పంపగా, విడుదలైన తర్వాత తెలంగాణలో దొంగతనాలు చేయాలని పథకం వేసుకున్నారని తెలిపారు. ఆ పథకం ప్రకారం 2025 డిసెంబర్ 17న హనుమకొండ కేయూపీఎస్ పరిధిలోని పరిమళ, సప్తగిరి కాలనీల్లో రెండు ఇళ్ల తాళాలు పగలగొట్టి బంగారు--వెండి నగలు, నగదు దోచుకెళ్లారని పేర్కొన్నారు. అలాగే 10-01-2026న గోపాలపురం శివసాయి కాలనీలో ఒక ఇంట్లో సుమారు 15 తులాల బంగారం, 5 తులాల వెండితో పాటు నగదు దొంగిలించారని వెల్లడించారు.ఈ కేసులో సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డీసీపీ దారా కవిత పర్యవేక్షణలో అడిషనల్ క్రైమ్ డీసీపీ బాలస్వామి, ఏసీపీ క్రైమ్ పి. సదయ్య, హనుమకొండ ఏసీపీ పి. ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల ఆచూకీ సేకరించారు. నిందితులు మళ్లీ దొంగతనాలకు కేయూసీ జంక్షన్ వద్దకు వచ్చినట్లు సమాచారం రావడంతో వాహన తనిఖీలు నిర్వహించగా, పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకుని విచారించగా నేరాలను ఒప్పుకున్నారని తెలిపారు.నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీసీఎస్ ఇన్స్పెక్టర్ కె. రామకృష్ణ, కేయూసీ ఇన్స్పెక్టర్ ఎస్. రవికుమార్, ఐటీ కోర్ టీ ఏఏఓ ఎండీ సల్మాన్ పాషా, సీసీఎస్ ఎస్ఐలు రాజ్‌కుమార్, సాయి ప్రసన్నకుమార్, శ్రీనివాస రాజు, హెడ్ కానిస్టేబుల్లు కె. మహేశ్వర్, వి. జంపయ్య, కానిస్టేబుల్లు టి. మధుకర్, బి. చంద్రశేఖర్, ఎస్. రాములు, జి. ఉపేందర్, కె. వంశీ, జి. విశ్వేశ్వర్, జి. వినోద్‌లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించినట్లు పోలీసులు తెలిపారు

# కొత్త వాహనాలు కొనేవారికి బ్యాడ్‌న్యూస్.. ఏకంగా 10 శాతం బాదుడు.. ఉత్తర్వులు జారీ

అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త వాహనాల కొనుగోలుదారులకు షాక్ ఇచ్చింది. ఇకపై వ్యక్తిగత వాహనాలపై 10 శాతం రహదారి భద్రత సెస్‌ను విధించాలని నిర్ణయించింది. ఇది ఇప్పటికే ఉన్న లైఫ్ ట్యాక్స్‌కు అదనం. రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన ఈ ఆర్డినెన్స్, వాహన కొనుగోలుదారులపై అదనపు భారం మోపనుంది. రోడ్డు భద్రతను మెరుగుపరచడానికే ఈ సెస్ అని ప్రభుత్వం తెలిపింది. త్వరలోనే ఇది అమల్లోకి రానుంది. దీనిపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పండగ పూట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త వాహనాలు కొనుగోలు చేసేవారికి భారీ షాక్ ఇచ్చింది. ఇకపై కొత్తగా కొనే వ్యక్తిగత వాహనాలపై 10 శాతం రహదారి భద్రత సెస్‌ను విధించాలని నిర్ణయించింది. ఇప్పటికే రవాణా శాఖ వసూలు చేసే లైఫ్ ట్యాక్స్‌అబశ్రీశ్రీకు ఇది అదనం. ఈ నిర్ణయానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది, దీనికి సంబంధించి ఆర్డినెన్స్ కూడా జారీ అయింది. దీంతో వాహన కొనుగోలుదారులపై అదనపు భారం పడనుంది. ఈ కొత్త పన్ను వివరాలను ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.కొత్తగా కొనుగోలు చేసే సొంత వాహనాల మీద ఇప్పటికే చెల్లిస్తున్న లైఫ్ ట్యాక్స్‌పై 10 శాతం సెస్ వసూలు చేయాలని ఏపీ రవాణా శాఖ నిర్ణయించింది. ఈ అదనపు సెస్ వసూలు కోసం ఏపీ మోటార్ వాహన పన్ను చట్టం-1963ను సవరించాలని రవాణా శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదన పంపింది. తాజాగా రాష్ట్ర మంత్రివర్గం ఈ ప్రతిపాదనను ఆమోదించింది. అనంతరం ఈ అంశంపై మంత్రివర్గం నిర్ణయాన్ని గవర్నర్‌కు పంపారు. ఆపై న్యాయశాఖ 10 శాతం సెస్ విధింపుపై ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. దీని ప్రకారం.. లైఫ్ ట్యాక్స్ చెల్లించే వాహనాలు ఇకపై అదనంగా 10 శాతం రహదారి భద్రతా సెస్సును కూడా చెల్లించాల్సి ఉంటుంది.వాహనాల కొనుగోలుదారులు తమ వాహనాల ధరపై కనిష్ఠంగా 9 శాతం నుంచి గరిష్ఠంగా 18 శాతం వరకు లైఫ్ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పుడు ఈ లైఫ్ ట్యాక్స్‌పై అదనంగా 10 శాతం సెస్ కూడా చెల్లించాలి. ఉదాహరణకు, లక్ష రూపాయలకు పైగా ఖరీదైన బైక్ కొనుగోలు చేసే వ్యక్తి.. ఆ మొత్తం మీద 12 శాతం లైఫ్ ట్యాక్స్ అంటే రూ.12,000 చెల్లించాలి. నూతనంగా తెచ్చిన ఆర్డినెన్స్ వల్ల ఇకపై ఈ లైఫ్ ట్యాక్స్ మీద అదనంగా 10 శాతం రోడ్ సేఫ్టీ సెస్ అంటే



రూ.1,200 చెల్లించాల్సి వస్తుంది. అలాగే రూ.25 లక్షల ఖరీదైన కారు కొనుగోలు చేసేవారు 18 శాతం లైఫ్ ట్యాక్స్ (అంటే రూ.4.50 లక్షలు)తో పాటు అదనంగా మరో 10 శాతం రోడ్డు భద్రత సెస్ కింద రూ.45,000 అదనంగా చెల్లించాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ విషయంపై రవాణా శాఖ వివరణ ఇస్తూ, కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా 28 శాతం జీఎస్టీని 18 శాతానికి తగ్గించిందని తెలిపింది. రోడ్డు భద్రత కోసం విధిస్తున్న ఈ సెస్ చాలా చిన్న మొత్తమని స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో, వసూలు చేసే ఈ 10 శాతం సెస్‌ను రహదారి భద్రతను మెరుగుపరచడానికి ఉపయోగించాలని నిర్ణయించారు. ఈ నిధులతో రహదారుల మరమ్మతులు, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను (బ్లాక్ స్పాట్స్) తొలగించడం, సిగ్నలింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి పనులు చేపడతామని అధికారులు తెలిపారు.

## పవన్ కళ్యాణ్ వల్లే సంక్రాంతి సంబరాలకు అంత ప్రాధాన్యం వచ్చింది: అంబటి రాంబాబు



అమరావతి :గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ జీవోలను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో గుంటూరు నుంచే పోటీ చేస్తానని ప్రకటించారు. సంక్రాంతి సంబరాలకు, 'సంబరాల రాంబాబు' అనే పేరుకు పవన్ కళ్యాణే కారణమని, తనను గేలి చేసే ప్రయత్నమే తనకు ఈ పేరు తెచ్చిందని వ్యాఖ్యానించారు. ఈసారి కూడా అంబటి రాంబాబు డ్యాన్స్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు భోగి పండుగను సంతోషంగా జరుపుకుంటున్నారు. పట్టణాల్లో నాయకుల ఆధ్వర్యంలో భోగి వేడుకలు నిర్వహించారు. ఈ క్రమంలో గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం తెల్లవారుజామునే ఆయన భోగి వేడుకలు జరిగే ప్రాంతానికి చేరుకున్నారు. ఈసారి అంబటి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కేంద్రంలో భోగి సంబరాలు అంబరాన్ని అంటాయి. డప్పు చప్పుళ్లతో వేడుకలు నిర్వహించిన ఆయన.. తనదైన శైలిలో హుషారుగా స్టెప్పులేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు సంబంధించిన జీవోలను భోగి మంటల్లో వేశారు.అనంతరం అంబటి రాంబాబు మాట్లాడుతూ.. తాను ఎక్కడుంటే అక్కడే సంబరాలు జరగాలి. వచ్చే ఎన్నికల్లో గుంటూరు నుంచి పోటీ చేస్తున్నాను కాబట్టి ఇక్కడ నిర్వహిస్తున్నాను అని చెప్పుకొచ్చారు. సంక్రాంతి సంబరాలు అనగానే తాను గుర్తుకు రావడానికి కారణం పవన్ కళ్యాణ్ అని వెల్లడించారు. తాను సంక్రాంతికి డ్యాన్స్ చేస్తే.. పవన్ కళ్యాణ్ తనను 'సంబరాల రాంబాబు' అన్నారని గుర్తు చేశారు. దీంతో పాటు 'బ్రో' సినిమాలో తన పాత్రను పెట్టి గేలి చేసే ప్రయత్నం చేశారని, కానీ మొన్ననే ఆయన కూడా డ్యాన్స్ చేశారని విమర్శించారు. తాను రాజకీయ నాయకుడినని, ఆయన సినిమా యాక్టర్ అని, ఆయన తన మీద కౌంటర్ చేయడం వల్లే సంక్రాంతి సంబరాలకు అంత ప్రాముఖ్యత వచ్చిందని, తనకు 'సంబరాల రాంబాబు' అనే పేరు వచ్చిందని చెప్పుకొచ్చారు.తాను సంక్రాంతికి సంబరాలు చేస్తాను కాబట్టే తనకు సంక్రాంతి సంబరాల రాంబాబు అనే పేరు వచ్చిందని తెలిపారు. తాను సంబరాల రాంబాబు అనే విషయాన్ని అంగీకరిస్తానని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. అదే విషయాన్ని పవన్ కళ్యాణ్ అంగీకరిస్తారా అని ఆయన ప్రశ్నించారు.

డ్యాన్స్ ఇరగదీసిన సంబరాల రాంబాబు.. స్టెప్పులకు ఫిదా అయిన జనం

అంబటి రాంబాబు భోగి పండుగ సందర్భంగా ఇలా డ్యాన్స్ చేయడం ఇదే ప్రథమం కాదు. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన భోగి పండుగ వేళ ఇలా డ్యాన్స్ చేస్తున్నారు. గతంలో ఆయన చేసిన డ్యాన్స్ వీడియోలు విపరీతంగా వైరల్ అయ్యాయి. అయితే అంబటి రాంబాబు సత్తెనపల్లి నుంచి ఇదివరకు ఎమ్మెల్యేగా ఎన్నికైన కారణంగా.. అక్కడ భోగి వేడుకలు నిర్వహించి డ్యాన్స్ చేసేవారు. ఈసారి గుంటూరులో నిర్వహించారు. 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా, అంబటి రాంబాబు పార్టీ కార్యకర్తలతో కలిసి ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని అంబటి రాంబాబు ధీమా వ్యక్తం చేశారు.

## ఏపీ రైతులకు శుభవార్త.. మరో వారం రోజులు.. మంత్రి కీలక ప్రకటన..

అమరావతి :రాష్ట్రంలోని రైతులకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శుభవార్త చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా ఇప్పటి వరకూ రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి రూ.10 వేలకోట్లు జమ చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన గంటల వ్యవధిలోనే రైతుల అకౌంట్లలోకి డబ్బులు జమ చేస్తున్నామన్న నాదెండ్ల మనోహర్.. మరో వారం రోజుల పాటు ఈ ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. తెనాలిలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైతులకు ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గుడ్ న్యూస్ వినిపించారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి గానూ రైతులకు 48 గంటల్లోగా నగదు చెల్లిస్తున్నామని తెలిపారు. మంగళవారం నాటికి రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి పది వేల కోట్లు జమ చేశామన్న నాదెండ్ల మనోహర్.. మరో వారం రోజులు ఈ ప్రక్రియను కొనసాగిస్తామని వెల్లడించారు. రైతుల ముఖాల్లో సంతోషాన్ని నింపి.. కుటుంబంతో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకునేలా ఏపీ ప్రభుత్వం చొరవ తీసుకుంటోందన్నారు. మంగళవారం రోజున తెనాలిలో విలేకర్లతో మాట్లాడారు నాదెండ్ల మనోహర్. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వం



చేపడుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ వివరాలను వెల్లడించారు.ధాన్యం కొనుగోళ్ల కోసం ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా3572 కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల కోసం రైతుల ఖాతాల్లో రూ.10 వేల కోట్లు జమ చేసి రికార్డు సృష్టించామన్నారు. మంగళవారం నాటికి 6,76,848 మంది రైతుల నుంచి 41.27 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రైతులకు రెండు రోజుల్లోనే నగదు చెల్లింపులు చేస్తున్నామని.. 78 శాతం మందికి నాలుగు గంటల్లోనే నగదు చెల్లింపులు చేసినట్లు వెల్లడించారు. మరోవైపు ధాన్యం తరలించటం కోసం తొలిసారిగా రైళ్లను కూడా ఉపయోగించామన్నారు. మరో వారం రోజుల పాటు ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతుల ఖాతాల్లో నగదు జమ కొనసాగుతుందన్నారు.మరోవైపు మంత్రి నాదెండ్ల మనోహర్ తెనాలిలో పర్యటించారు. ఖాజీపేటలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓ మహిళను ఆప్యాయంగా పలకరించారు. మహిళ ఇంటి ముందు ఉన్న అరుగు మీద కూర్చుని ఆమెతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆ మహిళ తాను చేసిన అరిసెలను మంత్రి నాదెండ్ల మనోహర్‌కు రుచి చూపించారు. వాటిని తిన్న నాదెండ్ల మనోహర్.. చాలా బాగున్నాయంటూ మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆ మహిళతోనూ, ఆమె కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆ ఊరి జనంతో మాట్లాడిన మంత్రి నాదెండ్ల మనోహర్.. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## తెలంగాణలో కొత్త 4 లైన్ నేషనల్ హైవే..

హైదరాబాద్:హైదరాబాద్-కొత్తగూడెం మధ్య ప్రయాణ దూరాన్ని తగ్గించే చీఎ 930ాా నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఇల్లెందు-కొత్తగూడెం మధ్య రోడ్డు విస్తరణతో హైదరాబాద్ నుంచి దూరం 40 కి.మీ తగ్గుతుంది. ఈ రహదారి భద్రాద్రి జిల్లా పారిశ్రామికాభివృద్ధికి, భద్రాచలం యాత్రకు, వైద్య సేవలకు దోహదపడుతుంది.హైదరాబాద్- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల మధ్య ప్రయాణ దూరాన్ని గణనీయంగా తగ్గించే జాతీయ రహదారి (930ాా) నిర్మాణ పనుల్లో కీలక ముందడుగు పడింది. ఇల్లెందు నుండి కొత్తగూడెం మధ్య భూసేకరణకు సంబంధించి కేంద్ర జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ తాజాగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. సుమారు 4.85 హెక్టార్ల భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడంతో.. జిల్లా గుండా వెళ్లే రెండో జాతీయ రహదారికి మార్గం సుగమమైంది. తాజా నోటిఫికేషన్ ప్రకారం.. మూడు మండలాల పరిధిలోని నాలుగు గ్రామాల మీదుగా భూములను సేకరించనున్నారు.ఇల్లెందు మండలం సుదిమళ్ల పంచాయతీ పరిధిలోని 13 సర్వే నంబర్ల స్థలాలు, టేకులపల్లి మండలం బేతంపూడి, గొల్లపల్లి పంచాయతీ పరిధిలోని 10 వేర్వేరు సర్వే నంబర్లు, లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ పంచాయతీలోని 30 సర్వే నంబర్లలోని భూములు. నోటిఫికేషన్ జారీ చేసిన అనంతరం మార్కెట్ విలువ ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించనున్నారు. ప్రస్తుతం కొత్తగూడెం నుండి హైదరాబాద్ వెళ్లాలంటే ఖమ్మం, సూర్యాపేట మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. దీనికి ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం చీఎ 930ాని ప్రతిపాదించింది. ఈ రహదారి కొత్తగూడెం ఇల్లెందు క్రాస్‌రోడ్డు వద్ద ప్రారంభమై ఇల్లెందు, మహబూబాబాద్, తొర్రూరు మీదుగా హైదరాబాద్‌లోని గౌరెల్లి జంక్షన్ వరకు సాగుతుంది.ప్రస్తుతం ఇల్లెందు - కొత్తగూడెం మధ్య ఉన్న రెండు వరుసల రోడ్డును నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. ఈ పనులు పూర్తయితే హైదరాబాద్ - కొత్తగూడెం మధ్య దూరం సుమారు 40 కిలోమీటర్లు తగ్గనుంది. ఈ కొత్త జాతీయ రహదారి అందుబాటులోకి వస్తే భద్రాద్రి జిల్లా రూపురేఖలే మారిపోనున్నాయి. పారిశ్రామిక కేంద్రమైన భద్రాద్రి జిల్లాకు ఇది వెన్నెముకగా మారుతుంది. యంత్రాల రవాణా, ఉత్పత్తుల తరలింపు సులభతరమై కొత్త పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉంటుంది. హైదరాబాద్ నుండి భద్రాచలం వెళ్లే భక్తులకు ప్రయాణ సమయం తగ్గుతుంది. ఖమ్మం వెళ్లాల్సిన



అవసరం లేకుండా మహబూబాబాద్, కొత్తగూడెం మీదుగా నేరుగా భద్రాచలం చేరుకోవచ్చు. ప్రస్తుతం ప్రమాదాలకు నిలయంగా మారిన ఇల్లెందు-కొత్తగూడెం రహదారి విస్తరణతో ప్రయాణం సురక్షితం కానుంది. అత్యవసర సమయాల్లో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లే రోగులకు ఈ రోడ్డు వరప్రదాయిని కానుంది.

## సంక్రాంతి కానుక.. కొత్తగా 9 అమృత్ భారత్ రైళ్లు ప్రారంభం.. ఏపీ మీదుగా ఎన్నంటే

అమరావతి : సంక్రాంతి పండుగ సందర్భంగా రైల్వే శాఖ శుభవార్త అందించింది. మరో వారం రోజుల్లో 9 కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పట్టాలెక్కనున్నాయి. ఈ రైళ్లు దేశంలోని వివిధ రాష్ట్రాలను కలుపుతూ, సామాన్యులకు అందుబాటు ధరల్లో సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తాయని రైల్వే శాఖ తెలిపింది. అయితే ఈ 9 రైళ్లలో ఒక్కటి కూడా తెలుగు రాష్ట్రాల నుంచి ప్రారంభం కావు. కాకపోతే తమిళనాడు మీదుగా పశ్చిమ బెంగాల్ వెళ్లే రైళ్లు మాత్రం ఏపీ మీదుగా వెళ్తాయి.సంక్రాంతి సందర్భంగా రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. కొత్తగా 9 అమృత్ భారత్ రైళ్లను ప్రారంభించబోతున్నారు. మరో వారం రోజుల్లోనే ఇవి పట్టాలెక్కనున్నాయి. ఈ 9 రైళ్లు 9 రాష్ట్రాలను కలుపుతూ ప్రయాణం సాగిస్తాయి. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు తొమ్మిది అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు బయలుదేరనున్నాయి. దీని గురించి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ రైళ్లు ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలను పశ్చిమ బెంగాల్, అస్సాంతో కలుపుతాయి.త్వరలో పరుగులు పెట్టనున్న 9 అమృత్ భారత్ రైళ్లు ఏవంటే.. గువహతి (కామఖ్యా)-రోహ్తక్, దిబ్రూగఢ్-లక్నో (గోమతి నగర్), న్యూ జల్పాయిగురి-నాగర్‌కోయిల్, న్యూ జల్పాయిగురి-తిరుచిరాపల్లి, అలీపుర్దువార్-ావీఎు బెంగళూరు, అలీపుర్దువార్-ముంబై (పన్వేల్), కోల్‌కతా (సంత్రగాచి)-తాంబరం, కోల్‌కతా (హౌరా)-ఆనంద్ విహార్



టెర్మినల్, కోల్‌కతా (సియాల్దా)-బనారస్ స్టేషన్ల మధ్య నడుస్తాయి.రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో, "భారతీయ రైల్వే శాఖ సామాన్యులకు అందుబాటు ధరల్లో సుదూర ప్రయాణ సౌకర్యాలను పెంచడానికి కృషి చేస్తుంది. దీనిలో భాగంగా ముఖ్యమైన మార్గాల్లో తొమ్మిది అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలను ప్రారంభిస్తున్నాం" అని తెలిపింది.ఈ అమృత్ భారత్ రైళ్లు డిసెంబర్ 2023లో ప్రారంభం కాగా.. ఇప్పటి వరకు 30 అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. వారం రోజుల్లోనే మరో తొమ్మిది కొత్త సేవలు అందుబాటులోకి వస్తాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ రైళ్లు సామాన్యులకు సుదూర ప్రయాణాన్ని సులభతరం చేస్తాయని.. తక్కువ ఖర్చుతో సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తాయని చెప్పుకొచ్చారు.అమృత్ భారత్ రైళ్లు సామాన్యుల బడ్జెట్‌కు అనుగుణంగా (చీశీఅ-ూజ) ఉంటాయి. వీటిలో మొబైల్ హోల్డర్లు, ఆకర్షణీయమైన సీట్లు, మెరుగైన సౌకర్యాలు ఉంటాయి. ఈ రైళ్లకు అటు ఇటు రెండు ఇంజన్లు ఉండటం వల్ల వేగంగా ప్రయాణిస్తాయి, దీనివల్ల ప్రయాణ సమయం ఆదా అవుతుంది.కొత్తగా ప్రారంభం కాబోయే అమృత్ భారత్ రైళ్లలో తెలుగు రాష్ట్రాల నుంచి ప్రారంభం అయ్యేవి ఒక్కటి కూడా లేదు. ఇదిలా ఉంటే త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే పశ్చిమ బెంగాల్, తమిళనాడుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. తమిళనాడు నుంచి నడిచే మూడు అమృత్ భారత్ రైళ్లు.. తిరుచిరాపల్లి - న్యూ జల్పాయిగురి, నాగర్‌కోయిల్ - న్యూ జల్పాయిగురి, తాంబరం - సంత్రగాచి (పశ్చిమ బెంగాల్) రైళ్లు ఏపీలోని విశాఖపట్నం, విజయవాడ మీదుగా పరుగులు తీస్తాయి.అందువల్ల సంక్రాంతి సమయంలో ఏపీలోని విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాల నుండి ఇతర రాష్ట్రాలకు వెళ్లే వారికి ఈ అదనపు రైళ్లు పెద్ద ఊరటనిస్తాయి. సంక్రాంతి కానుకగా రానున్న ఈ రైళ్ల పూర్తి సమయ పట్టికను రైల్వే శాఖ త్వరలోనే అధికారికంగా వెల్లడించనుంది.

# 55 ఏళ్ల నిరీక్షణకు ఎండ్ కార్డు.. ఆ ఊరికి తీరిన రోడ్డు కష్టాలు




అమరావతి :పార్వతీపురం మన్యం జిల్లాలోని కొత్తగళావల్లి గ్రామవాసుల ఎదురుచూపులు ఫలించాయి. 55 ఏళ్ల వారి నిరీక్షణకు ఎండ్ కార్డు పడింది. సుమారుగా ఐదున్నర దశాబ్దాల తర్వాత కొత్తగళావల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. స్థానిక ఎమ్మెల్యే విజయచంద్ర చొరవతో ఏడాది కిందట రహదారి నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యాయి. తాజాగా మంగళవారం నాటికి పనులు పూర్తికాగా.. గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్నేళ్లు గడిచినా మన దేశంలో కనీస మౌలిక వసతులు కరువైన గ్రామాలు ఎన్నో. బడి, గుడి, రహదారి సౌకర్యం లేని ఊర్లు ఎన్నో. అలాంటి ఓ ఊరికి సుమారుగా ఐదు దశాబ్దాల తర్వాత రోడ్డు సౌకర్యం వచ్చింది. పార్వతీపురం మన్యం జిల్లా బలిజపేట మండలంలోని కొత్తగళావల్లి గ్రామస్థుల దశాబ్దాల నాటి కల ఎట్టకేలకు నెరవేరింది. సుమారు 55 ఏళ్లుగా సరైన రహదారి లేక నానా అవస్థలు పడుతున్న కొత్తగళావల్లి ప్రజలకు, మంగళవారంతో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కావడంతో పెద్ద ఊరట లభించింది. స్థానిక ఎమ్మెల్యే విజయచంద్ర చొరవతో ఈ రహదారి ఏర్పాటైంది. కొత్తగళావల్లి ఊరిజనం గత ఐదున్నర దశాబ్దాల కాలంగా తమ ఊరికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. ఈ విషయం మీద ఇప్పటికే పలువురు అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకున్నారు. అయితే గతంలో ఎవరూ దీనిమీద స్పందించలేదు. కానీ పార్వతీపురం ఎమ్మెల్యే, టీడీపీ నేత బోనెల విజయచంద్ర దృష్టికి తీసుకువెళ్లగా.. బోనెల విజయచంద్ర సానుకూలంగా స్పందించారు. సుమారు రూ. 2 కోట్ల నిధులతో రెండు కిలోమీటర్ల మేర తారురోడ్డు, కల్వర్టు నిర్మాణానికి ఏడాది కిందట ఆయన శ్రీకారం చుట్టారు. నిధులను కూడా మంజూరు చేయించారు. మంగళవారం రోజుతో ఆ రహదారి నిర్మాణ పనులు పూర్తయ్యాయి. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి కొత్త కళ వచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయాల్లో ఆసుపత్రులకు వెళ్లాలన్నా, రవాణాకైనా ఇకపై ఇబ్బందులు ఉండవని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం రోజున బలిజపేట మండలంలో ఎమ్మెల్యే విజయచంద్ర పర్యటించారు. వెంగాపురం గ్రామాన్ని సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఐ లవ్ వెంగాపురం లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన విజయచంద్ర.. బలిజిపేట మండలంలోని ప్రతి పల్లెను రహదారులతో అనుసంధానం చేయటమే తమ లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధుల కొరత లేకుండా చూస్తామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించేలా చర్యలు తీసుకుంటామని.. త్వరలోనే మండలంలోని మిగిలిన గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న రహదారి పనులను కూడా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే విజయచంద్ర హామీ ఇచ్చారు.

# ఎల్అండ్‌టీ సహకారంతో ఉచిత శిక్షణ, స్టైఫండ్ కూడా ..




అమరావతి :నిరుద్యోగ యువతకు విశాఖపట్నంలోని సీఈఎంఎస్ మంచి అవకాశం కల్పిస్తోంది. నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, వసతితో పాటుగా స్టైఫండ్ కూడా అందిస్తోంది. ఐటీఐ చదివిన పాతికేళ్లలోపు వారికి ఈ అవకాశం కల్పిస్తున్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాలోని యువత ఇందుకు అర్హులు. జనవరి 19లోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. నిరుద్యోగ యువతకు వివిధ అంశాలలో శిక్షణ అందించి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనేక కార్యక్రమాలు అమల్లో ఉన్నాయి. ప్రభుత్వాలతో పాటుగా పలు సంస్థలు ఇలాంటి ఉచిత శిక్షణ అందిస్తుంటాయి. ఈ క్రమంలోనే ఉత్తరాంధ్ర ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు అద్భుత అవకాశం. 25 విశాఖపట్నంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైమ్ అండ్ షిప్ బిల్డింగ్ (జజుమీా) నిరుద్యోగ యువతకు మంచి అవకాశం కల్పిస్తోంది. లార్సన్ అండ్ టుబ్రో (ఎల్అండ్‌టీ) సహకారంతో యువతకు ఉచితంగా శిక్షణ అందిస్తోంది. ఈ విషయాన్ని సీఈఎంఎస్ సీవోవో కమాండర్ గోపీకృష్ణ వెల్లడించారు. అయితే ఇందుకు పలు అర్హతలు ఉన్నాయని వివరించారు. 25 ఏళ్లలోపు వయసు కలిగి ఉండాలి. ఐటీఐలో మెషినిస్ట్, ఫిట్టర్, వెల్డర్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ట్రేడ్స్ , మెకానికల్‌లో డిప్లొమా చేసిన వారు అర్హులు. అభ్యర్థులు విశాఖపట్నం, విజయనగరం, తూర్పుగోదావరి, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన వారై ఉండాలి. ఎంపికైన వారికి 45 రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తారు. శిక్షణ సమయంలో ఉచితంగా వసతి సౌకర్యం, స్టైఫండ్ కూడా అందిస్తారు. అయితే విశాఖపట్నం జీవీఎంసీ పరిధిని ఇందుకు మినహాయించారు. జీవీఎంసీ పరిధిలోని వారు మినహా మిగతా ప్రాంతాల అభ్యర్థులకు ఈ సదుపాయాలు వర్తిస్తాయి. అర్హత, ఆసక్తికలిగిన అభ్యర్థులు జనవరి 19వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులను సింధియా వద్ద ఉన్న సెమ్స్ ఆఫీసులో సమర్పించవచ్చు. అలాగే మిగతా సమాచారం కోసం 9948183865, 9948666052, 08912704010 నంబర్లను సంప్రదించాలని అధికారులు సూచించారు. విశాఖపట్నంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైమ్ అండ్ షిప్ బిల్డింగ్ భారత ప్రభుత్వం పోర్ట్స్, షిప్పింగ్ , వాటర్‌వేస్ మంత్రిత్వ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన ఒక ఉన్నత స్థాయి నైపుణ్య అభివృద్ధి కేంద్రం. ఇది మారిటైమ్ అండ్ షిప్‌బిల్డింగ్ రంగంలో నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తుంది. ఇక్కడ అత్యాధునిక ల్యాబ్‌లు, సిమ్యులేటర్లు, పరిశ్రమసంబంధిత శిక్షణ ద్వారా విద్యార్థులకు నైపుణ్యాలు అందిస్తారు, ఇది దేశీయ, అంతర్జాతీయ నౌకానిర్మాణ పరిశ్రమ అవసరాలను తీరుస్తుంది. సీఈఎంఎస్ లేటెస్ట్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ టూల్స్, ఆటోమేషన్ రంగాలలో శిక్షణ అందిస్తుంది. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ ప్రణాళికలు రూపొందించడంతో పాటుగా పిరిశోధనలకు మద్దతు ఇవ్వడం దీని ఉద్దేశం.

# తిరుమల శ్రీవారి భక్తులకు తీపికబురు.. ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం.. ఇక నో టెన్షన్..



అమరావతి :శ్రీవారి భక్తులకు టీటీడీ శుభవార్త వినిపించింది. తిరుమలలో పాదరక్షల నిర్వహణ సమస్యకు పరిష్కారం చూపించింది. ఇందుకోసం క్యూఆర్ కోడ్ ఆధారిత పాదరక్షల నిర్వహణ కౌంటర్లను తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాటు చేసింది. మొత్తం ఎనిమిది కౌంటర్లను టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరి మంగళవారం ప్రారంభించారు. దీని ద్వారా భక్తులకు పాదరక్షలను వేగంగా అందించేందుకు వీలవుతుందన్నారు. తిరుమలకు వచ్చే భక్తులు కొండపై ఎక్కడపడితే అక్కడ చెప్పులు వదలకుండా ఈ కౌంటర్లలో అందించాలని సూచించారు. తిరుమల శ్రీవారి భక్తులకు శుభవార్త. తిరుమలలో పాదరక్షల సమస్యకు చెక్ పెట్టేలా తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమలలో లగేజీ కౌంటర్ల తరహాలో క్యూఆర్ కోడ్ ఆధారిత పాద రక్షల నిర్వహణ కౌంటర్లను టీటీడీ ఏర్పాటు చేసింది. మంగళవారం రోజున టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరి వీటిని ప్రారంభించారు. తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన క్యూర్ కోడ్ ఆధారిత పాద రక్షలు కౌంటర్‌ను టీటీడీ ఏఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన టీటీడీ ఏఈవో.. తిరుమలలో భక్తులు ఎదుర్కొంటున్న పాదరక్షల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో ఈ క్యూఆర్ కోడ్ ఆధారిత పాదరక్షల నిర్వహణ వ్యవస్థను తెచ్చినట్లు తెలిపారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్--2 వద్ద తొలుత ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించామని.. అక్కడ అద్భుత ఫలితాలు ఇవ్వడంతో, తిరుమలలో వివిధ చోట్ల ఎనిమిది కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఇక ఈ విధానంలో భక్తులు తమ పాద రక్షలను.. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పాదరక్షల నిర్వహణ కౌంటర్ల వద్ద అప్పగించాలి. అనంతరం వారికి క్యూఆర్ కోడ్ ఉన్న స్లిప్పులు ఇస్తారు. ఆ స్లిప్‌లో పాద రక్షల సంఖ్యతో పాటుగా, చెప్పుల సైజు, ర్యాక్ నంబర్, బాక్స్ నంబర్ వంటి పూర్తి వివరాలు పొందుపరుస్తారు. దర్శనం అనంతరం శ్రీవారి భక్తులు తమ స్లిప్‌ను కౌంటర్లో అందించారు. కౌంటర్ సిబ్బంది ఆ స్లిప్ స్కాన్ చేయగానే పాద రక్షలు ఉన్న స్థానం డిస్‌ప్లే అవుతుంది. దీంతో వెతికే పనిలేకుండా తక్కువ సమయంలోనే భక్తులకు వారి పాద రక్షలు తిరిగి అందజేసేందుకు వీలు కలుగుతుంది. టీటీడీ ఇప్పటికే ప్రయోగాత్మకంగా ఈ విధానం అమలు చేసింది. ఇందులో99 శాతం భక్తులు తమ పాద రక్షలు తిరిగి పొందారు. ఈ నేపథ్యంలో ఎనిమిది చోట్ల కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు టీటీడీ తెలిపింది. మరోవైపు తిరుమలలో భక్తుల పాదరక్షలు గుట్టలుగా పడిపోవడంతో ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం ఆ సమస్య పూర్తిగా తొలగిపోయింది. ఇక ఈ ప్రాజెక్టును కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ.. అమలు చేస్తోంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా దీనిని అమలు చేస్తోంది. మరోవైపు భక్తులు తిరుమల కొండపై తమ పాద రక్షలను ఎక్కడపడితే అక్కడ వదిలేయకుండా, నిర్దేశిత కౌంటర్లలో అందించాలని టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. ఈ విధానం ద్వారా తిరుమల పరిశుభ్రత మరింత మెరుగుపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# టీడీపీ ఎంపీకి బెదిరింపులు.. రూ.10 కోట్లు డిమాండ్



అమరావతి :ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌ను బెదిరించి, రూ. 10 కోట్లు డిమాండ్ చేసిన కేసులో ఏపీ పోలీసులు.. ముంబైలో ఒకరిని అరెస్ట్ చేశారు. నిందితుడు.. తనను ఆర్టీఐ కార్యకర్తగా చెప్పుకుంటూ, ఎంపీ ఆస్తుల చిట్టా బయటపెడతానని, కేంద్ర దర్యాప్తు సంస్థలకు సమాచారం ఇస్తానని ఈమెయిల్స్ ద్వారా బెదిరించాడు. నిందుతిడిని కలవడానికి వెళ్లిన ఎంపీ పీఏను కత్తితో బెదిరించి డబ్బు కూడా దోచుకున్నాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా అతడిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, ఆయన తండ్రి మైదుకూరు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్‌ను బెదిరించి.. రూ. 10 కోట్లు డిమాండ్ చేసిన ముంబైకి చెందిన రుషాంత్ జయకుమార్ వాడ్కే అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడు.. తనను తాను ఆర్టీఐ కార్యకర్తనని చెప్పుకొంటూ.. మీ ఆస్తుల చిట్టా విప్పుతానంటూ ఈ-మెయిల్స్ ద్వారా బెదిరింపులకు దిగాడని వెల్లడించారు. తాను అడిగినంత మొత్తం ఇవ్వకపోతే కేంద్ర దర్యాప్తు బృందాలకు ఈ సమాచారం అందిస్తానని పదే పదే ఈమెయిల్స్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డాడని చెప్పుకొచ్చారు. వరుసగా ఫోన్ కాల్స్ రావడంతో.. ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్.. తన పీఏ ఆదిని.. నిందితుడితో చర్చల నిమిత్తం పంపారు. ఈ క్రమంలో మైదుకూరు వచ్చిన నిందితుడు ఆదిని కత్తితో బెదిరించి రూ. 70 వేలు దోచుకుని పారిపోయాడని ఎమ్మెల్యే పీఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోని మైదుకూరు పోలీస్ స్టేషన్‌లో బ్లాక్‌మెయిల్, బెదిరింపులకు సంబంధించిన పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. టెక్నికల్ విశ్లేషణ ఆధారంగా, నిందితుడు ముంబైలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మైదుకూరు పోలీసులు ఒక టీమ్‌ను ముంబైకి పంపించి, వీపీ రోడ్ పోలీసుల సహాయంతో నిందితుడిని అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన నిందితుడిని రుషాంత్ జయకుమార్ వాడ్కేగా గుర్తించారు. అతను వృత్తిరీత్యా ఆర్టీఐ (=×) యాక్టివిస్ట్ అని తెలిపారు. పోలీసుల సమాచారం ప్రకారం నిందితుడు సమాచార హక్కు చట్టం ద్వారా ఎంపీకి సంబంధించిన కొన్ని వివరాలు సేకరించాడు. ఆ సమాచారాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థలకు పంపిస్తానని బెదిరించి, ఎంపీని నిరంతరం బ్లాక్‌మెయిల్ చేసినట్లు ఆరోపణలున్నాయి. నిందితుడు ఎంపీని కలవడానికి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాడు. కానీ ఎంపీ బదులుగా తన పీఏను మైదుకూరు ప్రాంతంలో నిందితుడిని కలవమని పంపించారు. ఈ సమావేశంలో, నిందితుడు, అతని సహచరులు పీఏను కత్తితో భయపెట్టి, రూ. 70,000 లాక్కున్నారు. కేసు నమోదు కావడంతో.. తాజాగా అతడిని అదుపులోకి తీసుకున్నారు.

# తిరుపతి తాగునీటి సమస్యలకు చెక్.. రూ.126 కోట్ల ప్రాజెక్టు.. సీఎం సొంతూరికి మహర్దశ



అమరావతి :సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామం నారావారిపల్లెకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తిరుపతితో పాటు సొంతూరిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. తిరుపతి తాగునీటి కష్టాలు తీర్చడం కోసం రూ. 126 కోట్లతో తాగునీటి ప్రాజెక్టు, రూ. 70 లక్షలతో రోడ్డు, రూ. 1.4 కోట్లతో స్కిల్ బిల్డింగ్ సెంటర్, ఆసుపత్రి, హాస్టల్స్, పరిశోధన ల్యాబ్‌లకు శంకుస్థాపనలు చేశారు. నారావారిపల్లెలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. దేవాంశ్ ఆటలు చూసి మురిసిపోయారు. కుటుంబంతో కలిసి స్వగ్రామంలో సంక్రాంతి పండుగ చేసుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన కుటుంబ సభ్యులతో కలిసి నారావారిపల్లెకు చేరుకున్నారు. ఈ క్రమంలో మంగళవారం నాడు ఆయన.. తిరుపతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మంగళవారం స్వగ్రామంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఆ తర్వాత, ఆయన శేషాచల లింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించుకున్నారు. ఆలయానికి రూ. 70 లక్షల ఖర్చుతో నిర్మించిన ఏ-రంగంపేట-భీమవరం రోడ్డును సీఎం ప్రారంభించారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు.. నారావారిపల్లెలో 33/11 ఖఎ సెమీ-ఇండోర్ సబ్ స్టేషన్, యువతకు పరిశ్రమ ఆధారిత శిక్షణ ఇవ్వడానికి రూ. 1.4 కోట్ల ఖర్చుతో నిర్మించిన స్కిల్ బిల్డింగ్ సెంటర్, నారావారిపల్లె సీహెచ్‌సీలో సంజీవ ప్రాజెక్టును ప్రారంభించారు. తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర రామనారాయణ రూయా ప్రభుత్వ ఆసుపత్రిలో రూ. 45 లక్షల ఖర్చుతో నిర్మించిన రోగి సహాయక సముదాయాన్ని, ఎస్వీ యూనివర్సిటీలో రూ. 7.5 కోట్ల ఖర్చుతో నిర్మించిన బాలుర హాస్టల్, రూ. 4.5 కోట్ల ఖర్చుతో నిర్మించిన బాలికల హాస్టల్‌ను ప్రారంభించారు. వీటితో పాటు తిరుమల, తిరుపతి తాగునీటి కష్టాలు తీర్చేందుకు గాను రూ. 126 కోట్ల వ్యయంతో చంద్రగిరి మండలం మూలపల్లె వద్ద చేపట్టిన పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం శంకుస్థాపన చేశారు. మూలపల్లెలో నీటి సరఫరాను నిర్ధారించడానికి, నీవా బ్రాంచ్ కెనాల్ నుండి కల్యాణి డ్యామ్, మూలపల్లె ట్యాంక్, ఇతర నాలుగు ట్యాంకులకు నీటిని తరలించడానికి రూ. 126 కోట్ల ప్రాజెక్టుకు ఆయన శంకుస్థాపన చేశారు. దీంతో పాటు రూ. 10 లక్షల ఖర్చుతో నిర్మించనున్న జంతు ఆశ్రయ సముదాయానికి కూడా ఆయన శంకుస్థాపన చేశారు. ఎస్వీ యూనివర్సిటీలో, పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి రూ. 6 కోట్ల ఖర్చుతో నిర్మించనున్న సెంట్రలైజ్డ్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ ల్యాబొరేటరీలకు, విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా రూ. 5.03 కోట్ల ఖర్చుతో విద్యా భవనం రెండవ అంతస్తు నిర్మాణానికి, రూ. 2.91 కోట్ల ఖర్చుతో నిర్మించనున్న కాంపౌండ్ వాల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. నారావారిపల్లెలోని మైదానంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు క్రీడాపోటీలు నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి 74 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. మంత్రి లోకేశ్, బ్రాహ్మణిల కుమారుడు దేవాంశ్.. అలానే విశాఖ ఎంపీ శ్రీభరత్, తేజస్వినిల కొడుకు ఆర్యవీర్.. విద్యార్థులతో కలిసిపోయారు. కుర్చీలాట, లెమన్ అండ్ స్పూన్, గోనెసంచితో నడక వంటి పోటీల్లో దేవాంశ్, ఆర్యవీర్ పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు.

# India's roaring triumph: Lion population soars showcasing conservation success

Lion with its majestic looks in Manes and Elan and Tiger with its grace and gorgeous persona have made the wild world awe-inspiring and beautiful and India is fortunate to have them both thanks to our culture and nature-loving people. The Gujarat Forest Department recently announced the results of the 16th Lion census carried out earlier this month in May 2025. The population of Lions in the last five years jumped from 674 in 2020 to 891 now. It is an incredible increase of 32 per cent. Out of this 384 are in Gir National Park, Gir and Panis Sanctuary in Sasangir spread over 1410 sq km area (258.7 sq km in National Park and 1051.6 sq km in Sanctuary). The rest 340 almost 44 per cent Lions now live outside the Gir protective area network. The success of the Tiger, Lion and elephant is a remarkable example of the conservation of wildlife in the world and proves the professional mettle of foresters especially the field foresters who never hog the limelight and work silently in difficult interior areas devoid of basic civic amenities. The journey of conserving this majestic animal shows that Amreli District has shown the highest count of 257 lions. For the first time, 17 Lions were noticed in Barda sanctuary also. For the past 26 years from 205 in 1979-80, Lions now have a very viable population of 891 which opens up doors for scientific discussions so that its future management can be ensured with the support and cooperation of communities. The large increase in population will pose a management challenge of creating new habitats in the next 10 years when the population may go up sizably. The recent killing of a forest ranger by a Tiger in Ranthambore National Park has thrown a challenge to wildlife and forest experts on how to deal with the increasing population of carnivores like Tigers and Lions when we breach their habit of natural hunting instinct of searching for the prey.Wildlife and forest conservation received a big boost after the enactment of the Wildlife Act 1972 and the Forest Conservation Act 1980. The 'Project Lion' launched in the year 2020 has helped in the big rise in the Lion population and especially with the 27 per cent increase in the female population the chances of a further rapid increase in population are expected. Under Project Lion the Gujarat Forest Department focused on improving the habitat, Global positioning systems, use of magnetic sensor grids and the use of radio collars and camera traps thus monitoring the population effectively. The Lion census (unlike in the case of the Tiger census where pugmark and camera traps are used), is more authentic because direct Beat Verification was carried out by the staff by using robust scientific methods and dividing the area into regions, zones and sub-zones. For the future management of wildlife, it is necessary to analyse the geographic reach of the Asiatic Lion. It was widely spread in Asia from Saudi Arabia to Iran to Pakistan to Central and Western India and Bengal till the 19th century. In 1900 only about 100 lions were surviving. But this courageous animal living in groups called 'prides' was mercilessly easily hunted by cowards as they were easy targets to proclaim their so-called bravery in killing animals like Tigers and Lions. The Princely states used to invite Britishers for hunting expeditions and these people decimated a large population of Lions and Tigers. The Prides live in a well-defined territory and defend it. Over the years the habitat of the Lion in India deteriorated and the population shrunk to only around a dozen in the Gir Forest of Gujarat which was a part of the hunting area of Nawab of Junagarh. The 400 species of flora of deciduous scrub/forests (the best habitat for Lion) and perineal rivers like Hiran, Shetranji, Shingoda, and Dhatarwadi have played a crucial part along with Maldharies in conserving Lion in the Sasangir area. A few years ago, the Government of India tried to create another habitat for the Lion in Madhya Pradesh but the Gujarat Government did not agree to the translocation.The country has made a name for itself in the international arena by conserving its bio-diversity heritage despite a population of more than 143 billion. We have all the ecosystem's flagship species like the Lion, Tiger, Leopard and now the Cheetah. As the population of these carnivores is increasing, we need to ensure that the prey base for these species in forest areas does not shrink and the habitat is not fragmented. The euphoria of the Tiger and Lion census can not hide the precarious conditions of our natural forests as the Forest Survey India's 2023 State of Forest Report has candidly shown that regeneration in 48 per cent of the natural forests is inadequate and almost 46,000 hectares of forests have no tree growth.One of the direct impacts of forest degradation is in shrinking water levels in rainfed rivers like Narmada, and Godavari which survive on good natural forests. The use of water for irrigation and hydel projects is also reducing water in rivers. Groundwater recharge of aquifers also is affected by a lack of regeneration and deforestation. Similarly, the shrinking Glaciers are reducing water in our glacier-fed rivers like Ganga. According to Global Forest Watch, India has lost 2.3 million hectares of forest since 2000. This includes 4,14,000 hectares of humid primary forest from 2002 to 2023 and in 2024, India lost 18,200 hectares of primary forest. The forest officers though working hard enough barring a few young officers have been succumbing to bureaucratic and political pressures. The politicians regard them as road blockers in their vision of satisfying their vote bank and in governance without genuine political backing no cadre can work independently. One fine example is the way the Forest Rights Act 2006 is being implemented by the Tribal Affairs Ministry without having any cap on the date of application. It means you continue to encroach on forests and we are here to regularise it under the Act. This is not only detrimental to conser-

# A silent triumph or strategic gamble?

While Delhi claims strategic success, key questions linger: Was nuclear escalation ever imminent? Who brokered the ceasefire? As media hails a new deterrence era, critics warn that silent victories may sow deeper uncertainties Op Sindoor may have moved from Page One to Page Three. But it won't go away as PR people are making hay while the sun shines. In the 90-hour non-contact aerial skirmish, India's military performance is being hailed by Western experts as 'if not a victory, setting new benchmarks in precision strikes, deterrence domination and escalation control'. India, for the first time, achieved its stated objective with evidence of destroying terrorist infrastructure in the heart of Punjab, Pakistan and PoK in an unprecedented stand-off battle between two nuclear-armed nations. The IAF had to prioritise its counter-air operations between first neutralising Pakistan's air defence network and targeting terrorist hideouts as tasked.The limited political objective was achieved without deviation but with a bonus by inflating deterrence by punishment. By keeping the conflict limited and not inflicting further attrition of Rawalpindi's key military assets, Delhi showed strategic restraint. As Pakistan stole the battle of narratives, two different versions of the skirmish are available — that's how Rawalpindi is celebrating victory, promoting Gen Asim Munir to Field Marshal.No clarity is obtained about any nuclear trigger. President Trump has not ceased claiming at least eight times, US intervention to avert a bad nuclear war. No evidence is forthcoming about nuclear signalling during the skirmish. Doubts about who brokered the cease-fire have been cleared. Delhi claims it was done bilaterally with Pakistan DGMO approaching his Indian counterpart.But recall Islamabad had held in abeyance all bilateral treaties as part of its non-kinetic retaliation to Delhi suspending IWT. Further, the IAF



has withheld its combat losses, including aircraft. The Government has institutionalised its policy on silence. No parliamentary debate is likely on the military crisis, as in the past the Government had said it would affect the morale of troops and undermine national security. India is the only democracy that has prohibited discussion in Parliament — none after Uri surgical strikes, Balakot air strikes, Galwan fisticuffs and Op Sindoor. Yet, it will secure political dividends outside Parliament, hailing Prime Minister Modi's leadership, while his sycophants have already launched publicity campaigns, including distasteful comments like the armed forces are at his feet; it was Modi's Sena after Uri and on women. This time the plan is to extend Tiranga Yatra to year end to include Bihar elections. Op Sindoor will further politicise the military, endangering its professional, secular and apolitical hallmarks. But new age warfare military leadership doesn't seem to mind. Coercive diplomacy has two strands: coercion and the use of force to change Pakistan's congenital disease of waging CBT to keep Kashmir alive. At Kargil, India relied on the military backed by diplomacy. In Op Parakram, coercive diplomacy was supported by military mobilisation and the threat of war. During Uri, Balakot and Sindoor, military force dominated. Pakistan's military, which has never been under civilian control except briefly after defeat and surrender in 1971, has not abandoned Kashmir. Delhi has attempted to change the Pakistan military's behaviour either by coercion (including three imposed wars) or diplomacy. Munir's fiery speeches before the Pahalgam carnage made clear the centrality of Kashmir and the jugular vein. On Kashmir Solidarity Day, February 5, Munir said: "We have fought three wars over Kashmir. We will fight another ten if required." India's non-kinetic measures are proving effective but, surprisingly, diplomacy lagged 15 days before the launch of Op Sindoor. Again, between May 7 and 10, diplomacy went into static while Pakistani ministers were giving interviews to BBC, CNN and Al Jazeera. Delhi's diplomatic outreach was too little too late. The seven politico-diplomatic teams will certainly earn goodwill, not active support in the UN. Islamabad too has sent out its teams to counter Delhi's diplomatic offensive. Most of the international community is suffering from terrorism fatigue; the scourge has been contained. The wars in Ukraine and Gaza instead are grabbing headlines. So any preaching on terrorism by Indian diplomats will sway only a few in India's favour.Their support for Delhi is for the right to self-defence — not condemnation of Islamabad. Each country operates in the exercise of its self-interest, exposing the reality of India's strategic autonomy. Except for Israel's unqualified support, US, Russia and UK support is muted and issue-based. UK Foreign Secretary David Lamy visited Islamabad after Op Sindoor and said: "US and UK are working together for enduring ceasefire and dialogue is happening." So who can say India and Pakistan are not re-hyphenated and Kashmir not internationalised? Why India took its neighbourhood for granted is unclear. Not one country has unequivocally backed India's kinetic response while supporting its fight against terrorism. Foreign Minister Jaishankar has made some elucidations: first about informing Pakistan about the specificity of India's targeting during the kinetic response on May 7. He said: "Strikes were only against terrorist infrastructure, not the Pakistan military so it could stay out (but it chose not to)." On May 17, he stated unambiguously that Delhi informed Pakistan about targets "at the start of the operation", which was later corrected by MEA to read "Indian DGMO informed his counterpart at end of initial operation." On the next terrorist attack being regarded as an "act of war" Jaishankar said: "Another terrorist attack like Pahalgam." But no two attacks are similar. He has emphatically denied any third-party role in any mediation, alluding to the US and UK.Finally, after years of insisting that terror and talks will not go together, he relented, saying: "We will talk — but only about terrorism and Kashmir, only return of PoK." Every India–Pakistan crisis except during this BJP Government has led to dialogue. Intelligence and operational failures must not be overlooked. The four Pahalgam terrorists have still not been accounted for. Two additional brigades are deployed. Three terrorist encounters have taken place since Pahalgam. Pakistan's warning of revenge after the explosions in Jaffer Express in Balochistan, attributed to India before Pahalgam, was ignored. The new Multi-Agency Centre in Delhi — an extension to the IB chief, like Munir's promotion — should not mask failures. Non-kinetic measures, including dialogue, will be more effective than the new normal.

# The Modi Doctrine: India’s historic shift from restraint to retaliation

Prime Minister Narendra Modi's doctrine will be etched in history as a transformative policy that decisively redefined India's approach to Pakistan's terror-driven provocations. For decades, cross-border terrorism was treated with diplomatic exchanges and measured responses. But under Modi's leadership, India has declared that terror attacks will henceforth be regarded as acts of war-meriting the severest punishment, including cross-border strikes and direct retaliation against both terrorists and their patrons.An in-depth analysis of Modi's speech exhibits that his doctrine is not mere rhetoric-it has been enforced with unmistakable resolve. The obliteration of nine terror camps and the destruction of eleven Pakistani air bases by India stand as irrefutable evidence of this new policy. The message is unequivocal: extremists, whether sheltered by rogue regimes or operating independently, will be treated as state actors, and both will face retribution.Modi has also used this doctrine to convey a broader global message-Pakistan's terror agenda is not just India's problem. The prime minister has highlighted that Islamabad's terror network has targeted Western powers as well. The tragic 9/11 attacks on the United States and the deadly London Tube bombings have direct links to terrorists trained in Pakistan. In Modi's view, the state and terror are intertwined in Pakistan, making the country complicit in its proxies' actions.India's resolute response during Operation Sindoor, a high-stakes military offensive, has further cemented this policy. The doctrine is clear-Pakistan will face identical, severe consequences if it continues to harbour terrorists or allows its territory to serve as a breeding ground for extremism.Modi's doctrine is a multifaceted strategy with significant diplomatic, military, and strategic implications. His speech has been widely recognised as a statement of India's future policy, echoing the American operation that eliminated Osama bin Laden on Pakistani soil and Israel's retaliatory strikes against Hamas following the murder of innocent civilians. rime Minister Modi's stance has thus placed India in the league of proactive, decisive nations that prioritise their security and sovereignty without succumbing to diplomatic dithering or strategic ambiguity.Modi's doctrine on terrorism has redefined India's strategic response to Pakistan's persistent cross-border terror, establishing a historic precedent where acts of terror are equated to acts of war. This transformative policy shift has not only fortified India's defence posture but has also sent an unequivocal global message-India will retaliate decisively against terrorism, even if it means crossing the Line of Control (LoC).The Modi Doctrine will be remembered for ending the decades-old ambiguity over India's response to Pakistan-sponsored terrorism. By categorically treating terror attacks as acts of war, the doctrine authorises the Indian armed forces to launch punitive strikes, including cross-LoC operations, against terror camps and their patrons. This paradigm shift has brought an end to the era of 'restraint' in the face of terror provocations, ushering in a new era of active deterrence.The 2016 surgical strikes following the Uri attack and the 2019 Balakot airstrikes after the Pulwama incident are vivid examples of this proactive policy. These actions shattered the myth that Pakistan's nuclear arsenal would prevent India from striking back. India's response has forced global powers to re-evaluate their approach to state-sponsored terrorism. It has positioned India as a nation unwilling to bow before terror

# Misinformation: The new frontline in geopolitics


As digital content becomes ammunition, the world faces a critical challenge: to restore information. No longer confined to diplomacy or defense strategy, today’s power struggles are fought in the realm of perception — through deepfakes and manipulated media.In today’s war-torn world, images and videos don’t just go viral, they explode. Like digital bombs, they scatter shards of truth, half-truths, and outright falsehoods across borders, screens, and minds. We are living in an age where one deepfake can shatter diplomatic trust, one AI-generated image can incite unrest, and one viral headline can sabotage years of negotiation. When misinformation and fake news enter this roster of weaponry, the tragedy is compounded. What could have been a moment of resilience turns into a spectacle of doubt and chaos.The recent escalations in the Indian subcontinent stand as a burning example of this. As tensions rose, misinformation surged; fabricated visuals, misattributed videos, and misleading narratives flooded social media. But what stood out was the Indian government’s prompt and proactive response: deploying fact-check units, engaging official handles, and taking down false content in real-time. It wasn’t just governance; it was communication warfare.Strategic communication in today’s geopolitical space has become a battlefield of contending ideas, contrasting perceptions, diverse strategies and complex narratives.In 2025, the framework of the geopolitical landscape has been affected by the geostrategic communication architecture. The entire ecosystem has become a “Bitter Platform of pulls and pressure” a “Tug of War” and “Slanging Match” being played out on different media formats by stakeholders whose image is at stake. The moot question is whether geostrategic communication requires overriding restraints to focus on limits of misuse of content through deepfakes, AI-generated images, falsehood promotion and trigger-generated perception and response.Recent events have shown that the geopolitical space is on a “24x7 Communication Alert”. The buzz thereby generated has influenced the contours of the core diplomatic interface and messaging structure. It has also sent warning signals that wrap around “Communication Disorder”, misinformation and hyped ecosystem content. The entire communication operation is not a messaging tool, rather it is being positioned as a strategic weapon to misguide and negatively align thereby disturbing the “Information Equilibrium and Discourse”.In the good old days, geopolitics was dominated by conventional tools and channels of dissemination, bilateral interface and personal diplomacy interference to counter negative narratives, perceptions and sentiments. Today, the conventional wisdom has been overtaken by “Communication Strikes” which thrive on utilising the space to destabilise, manipulate and churn unwanted crises, narratives and unending falsehoods in an era of instant communication. Policymakers and strategists grapple with the matrix of complex “Communication Intersectio ns” where ground rules are not constant and thrive on fakery and “Communication Escalation” points. Any crisis that impacts geopolitics today thrives on communication disorder, imbalance and asymmetry.The lack of understanding to dissect the negative content amongst the audiences leads to being prey to biased hostile reporting. This has been one of the biggest obstacles to transparency in communicating the right message through the appropriate medium.Fact-checking units have become the new normal of the global order. Image depiction and messaging consistency within the diplomatic landscape have suffered pitfalls due to a lack of reciprocity in outlining events, issues and themes.The Indian subcontinent witnessed this first-hand. As tension escalated, certain media outlets and social platforms were flooded with images and videos purportedly from conflict zones. Many of these were from unrelated incidents or were digitally manipulated to incite public panic. However, Indian authorities acted swiftly: real-time fact-checking, dissemination of verified updates, and coordinated efforts with social media




platforms helped curb the impact. The government of India’s Fact Check Unit PIB, under the aegis of the I&B Ministry, played a critical role in stalling the flow of disinformation that flooded the social media space in the recent events of neighbourhood tension.The result? Temporary restoration of the information order in a region otherwise on the brink of digital chaos. The need for a new global information order is acute and arises on account of the gaps and fissures that appear in the messaging and perception terrain.Due to the deep impact of social media, every medium and tool within the geostrategic space is suffering from “Asymmetrical Dynamics”. Dynamics related to information overload, overhype infodemics, lack of credibility and the growing role and interplay of non-state elements in the ecosystem.The need today is to use communication not as an adjunct to a strategy and policy, but rather utilise the platform to build trust, confidence, self-belief and transparency and “Positioning Communication Perspective”. The problem is that the institutional structures that govern the ecosystem thrive on the “Imbalances Related to Resources, Reach, Accountability and Non-Regulation” of the mediums. It is no rocket science when one notices the biased projection of the Western media on issues that create ripples in the image, perception and narratives. These structures do not facilitate a fair discourse of narratives rather they suffer from communication distortion due to their mantra of knee-jerk communication.Globally, geostrategic practitioners have suffered the menace of fact-checking, to ensure fairness and ethics in information management. This unwanted phenomenon has also thrived due to the lack of “Media literacy” and awareness amongst people, and the inability to critically understand and evaluate content.This phenomenon is one of the biggest push factors ailing the current global information order and has led to distortion and lack of understanding of key issues dominating the media space.In the current global order, geostrategic considerations are certainly playing out in the public domain, rather than in hush-hush corridors of power. Policymakers face the challenge of gestures, curated visuals, amplified images, and digital tools. Invasion that erases trust, cohesion and transparency in the information ecosystem.Geostrategy, today requires a holistic narrative-building exercise wherein traditional and new media formats weave together a predictable and comprehensive narrative. It is a critical factor that must be to weave and check the role and responsibility of AI.Technology-driven communication, that does not obliterate transparency and ethics in the domain of strategic messaging. Global consensuses should not fall prey to the wonder tools and algorithms of AI as it would expose the inbuilt fragility of communication through modern tools techniques and content.What the world needs now is a globally accepted fact-checking protocol; a cooperative network of governments, tech platforms, and neutral watchdogs committed to immediate and effective debunking of misinformation.It must be matched with international investments in media literacy initiatives and cross-border transparency frameworks. In these volatile times, when geopolitics is dictated by optics and perception, the cost of unchecked misinformation is far too high. Strategic communication must be wielded not as a megaphone for chaos, but as a lighthouse of clarity and trust because the war for truth is no less important than the war for peace.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNLISAM







# కింగ్ కోహ్లీ ఈజ్ బ్యాక్..! నాలుగేళ్ల తర్వాత ఐసీసీ ర్యాంకుల్లో టాప్..!



టీమిండియా క్రికెట్ దిగ్గజం, కింగ్ విరాట్ కోహ్లీ తాజా ఐసీసీ ర్యాంకుల్లో సత్తా చాటుకున్నాడు. గతేడాది టీమ్ లో స్థానం నిలబెట్టుకునేందుకు తీవ్రంగా శ్రమించిన కోహ్లీ అందుకు తగ్గ ఫలితం రాబట్టుకొన్నాడు. వరుస సెంచరీలు, హిట్ ఇన్నింగ్స్ తో దుమ్మురేపిన కోహ్లీ.. తాజాగా ప్రకటించిన ఐసీసీ వన్డే ర్యాంకుల్లో టాప్ లో నిలిచాడు. అంతే కాదు నాలుగేళ్ల తర్వాత మళ్లీ వన్డే ర్యాంకుల్లో టాప్ గా నిలిచి సత్తా చాటుకున్నాడు.ఐసీసీ వన్డే ర్యాంకుల్లో గతంలో సుదీర్ఘకాలం విరాట్ కోహ్లీ టాప్ లో ఉన్నాడు. అయితే 2021 జూలైలో పేలవ ఆటతీరుతో ర్యాంకింగ్స్ లో క్రమంగా దిగజారాడు. నాలుగేళ్ల తర్వాత ఇప్పుడు మరోసారి ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో కింగ్ అగ్రస్థానానికి చేరుకున్నాడు. తాజాగా వడోదరలో న్యూజీలాండ్ తో జరిగిన తొలి వన్డేలో 91 బంతుల్లో 93 పరుగులు చేసి మ్యాచ్ ను గెలిపించిన కోహ్లీ.. ఈ క్రమంలో తన సహచరుడు రోహిత్ శర్మను కూడా దాటిపోయాడు.తాజాగా ఫామ్ లోకి వచ్చేసిన విరాట్ కోహ్లీ.. వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 స్థానానికి ఎగబాకడం ఇది 11వ సారి. గతేడాది నవంబర్-డిసెంబర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో 135, 102, 65 స్కోర్లు చేసిన కోహ్లీ.. అక్టోబర్‌లో సిడ్నీలో ఆస్ట్రేలియాపై 74 నాటౌట్‌గా నిలిచాడు. అలాగే తన చివరి ఐదు వరుస ఇన్నింగ్స్‌లలో యాభై పరుగుల మార్కును దాటాడు. ఈ ఐదు మ్యాచ్‌ల్లో ఏకంగా 469 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.దీంతో కోహ్లీ 785 పాయింట్లు సాధించి ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. సహచరుడు రోహిత్ శర్మను దాటిపోయిన కోహ్లీ.. అతన్ని మూడో స్థానానికి నెట్టేశాడు. రోహిత్ 775 పాయింట్స్ తో మూడవ స్థానానికి పడిపోయాడు. గతంలో కోహ్లీ తొలిసారి 2013 అక్టోబర్ లో వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్ కు చేరాడు. అప్పట్లో 825 రోజుల పాటు నంబర్ 1 స్థానంలో కొనసాగాడు. ఏ భారతీయ బ్యాట్స్‌మన్ కూడా ఈ ఫీట్ సాధించలేకపోయారు.

# అందుకే ఆయుష్ బదోనిని ఎంపిక చేశాం: టీమిండియా కోచ్



న్యూజిలాండ్‌తో తొలి వన్డేలో గాయపడిన టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ స్థానంలో సెలెక్టర్లు ఆయుష్ బదోనిని ఎంపిక చేశారు. అయితే ఈ ఎంపికపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఏ రకంగా సుందర్ స్థానంలో బదోనిని ఎంపిక చేశారని నెటిజన్లు ప్రశ్నించారు. స్పిన్ ఆల్‌రౌండర్ స్థానంలో పార్ట్‌టైమ్ బౌలర్‌ను ఎలా తీసుకుంటారని నిలదీసారు. గంభీర్‌కు ఫేవరేట్ ప్లేయర్ కావడంతోనే బదోనికి అవకాశం దక్కిందని కూడా మండిపడ్డారు.అయితే ఈ విమర్శలకు టీమిండియా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ సమాధానమిచ్చాడు. న్యూజిలాండ్‌తో రెండో వన్డే నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన సితాన్షు కోటక్.. భారత్-ఏ తరఫున మెరుగైన ప్రదర్శన చేయడంతోనే బదోనిని తీసుకున్నామని స్పష్టం చేశాడు. ఐపీఎల్‌లోనూ అతను మెరుగ్గా రాణించాడని గుర్తు చేశాడు.'ఆయుష్ బదోని మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. అతను భారత్-ఏ తరఫున అద్భుతంగా ఆడాడు. వాషింగ్టన్ సుందర్ గాయంతో జట్టుకు దూరమయ్యాడు. కేవలం ఐదుగురు బౌలర్లతోనే ఆడలేం. గత మ్యాచ్‌లో భారత్ ఐదుగురు బౌలర్లతోనే బరిలోకి దిగి ఉంటే.. సుందర్ గాయం తర్వాత బౌలింగ్ చేసేవారు ఎవరు? అందుకే ప్రతి జట్టు ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్‌తో బరిలోకి దిగుతున్నాయి. ఆయుష్ బదోని భారత్-ఏ తరఫున రెండు హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. అతను బౌలింగ్ కూడా చేయగలడు. ఐపీఎల్‌తో పాటు పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శనలు చేశాడు.'అని సితాన్షు కోటక్ వివరణ ఇచ్చాడు.27 లిస్ట్-ఏ మ్యాచ్‌ల్లో ఆయుష్ బదోని 36.47 సగటుతో 693 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీతో పాటు ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే బౌలింగ్‌లో 29.72 సగటుతో 18 వికెట్లు తీసుకున్నాడు. ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌కు ప్రాతినిథ్యం వహించే బదోని 46 ఇన్నింగ్స్‌ల్లో 963 పరుగులు చేశాడు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.న్యూజిలాండ్‌తో రెండో వన్డేలో బదోనికి అవకాశం దక్కలేదు. వాషింగ్టన్ సుందర్ స్థానంలో భారత్ పేస్ ఆల్‌రౌండర్ అయిన నితీష్ కుమార్ రెడ్డితో బరిలోకి దిగింది. దాంతో బదోనికి నిరాశే ఎదురై

# 'అనగనగా ఒక రాజు' మూవీ రివ్యూ

**నటీనటులు: నవీన్ పోలిశెట్టి - మీనాక్షి చౌదరి - రావు రమేష్ - తారక్ పొన్నప్ప - చమ్మక్ చంద్ర - మహేష్ మాస్టర్ రేవంత్ తదితరులు**
**సంగీతం: మిక్కీ జే మేయర్**
**ఛాయాగ్రహణం: యువరాజ్**
**నిర్మాతలు: నాగవంశీ - సాయి సౌజన్య**
**రచన: నవీన్ పోలిశెట్టి - చిన్మయి ఘట్రాజు**
**దర్శకత్వం: మారి**




ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ.. జాతిరత్నాలు.. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్న యువ కథనాయకుడు నవీన్ పోలిశెట్టి.. కొంత విరామం తర్వాత అనగనగా ఒక రాజుగా ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సంక్రాంతి కానుకగా ఈ రోజే విడుదలైన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి.

కథ: గోదావరి ప్రాంతానికి చెందిన రాజు (నవీన్ పోలిశెట్టి) పేరుకు జమీందారు కుటుంబ వారసుడే కానీ.. ఆస్తులన్నీ కరిగిపోవడంతో సామాన్యుడిలాగే జీవిస్తుంటాడు. తాను దర్జాగా బతకాలంటే బాగా డబ్బున్న అమ్మాయిని పెళ్లి చేసుకోవడమే మార్గమని భావించిన రాజు.. ఆ దిశగా ప్రయత్నాలు మొదలుపెడతాడు. అనేక సంబంధాలు చూశాక చివరికి పక్క ఊరికి చెందిన జమీందారు కుటుంబానికే చెందిన చారులత (మీనాక్షి చౌదరి)తో పెళ్లాడాలని నిర్ణయించుకుంటాడు. ఆమెను ప్రేమలోకి దించడానికి తన మిత్ర బృందంతో కలిసి అనేక ప్రణాళికలు వేస్తాడు. అవన్నీ ఫలించి చారులత.. రాజును ప్రేమిస్తుంది. చారులత తండ్రి కూడా వీరి పెళ్లికి అంగీకరిస్తాడు. ఇద్దరికీ ఘనంగా వివాహం జరిపిస్తాడు. కానీ పెళ్లి తర్వాతే చారులత కుటుంబం గురించి ఒక షాకింగ్ విషయం తెలుస్తుంది రాజుకు. ఆ విషయం ఏంటి.. అది తెలిశాక అతనెలా స్పందించాడు.. చారులతతో రాజు ప్రయాణం ఎలా సాగింది.. అన్నది మిగతా కథ.

కథనం-విశ్లేషణ: నవీన్ పొలిశెట్టి.. చిన్న హింట్ ఇస్తే అల్లుకుపోయే రకం. అతడికి కావాల్సిందల్లా తన టైమింగ్ కు సరిపోయే క్యారెక్టర్.. కొంచెం విషయం ఉన్న కథ. అవి కుదిరాయంటే తన పెర్ఫామన్సుతో సినిమాను తీసుకెళ్లి మరో స్థాయిలో నిలబెట్టగల ప్రత్యేకమైన ప్రతిభ అతడిది. సొంతంగా కంటెంట్ క్రియేట్ చేసిన అనుభవం ఉండడంతో తన బలానికి తగ్గట్లు తన పాత్రను.. సన్నివేశాలను మలుచుకోవడంలో భాగంగా రైటింగ్ లోనూ ఒక చేయి వేస్తుంటాడు నవీన్. ఈసారి అతను చిన్మయి ఘట్రాజు అనే రచయితతో కలిసి సొంతంగా కథ-స్క్రీన్ ప్లే-మాటలు రాసుకుని మరీ రంగంలోకి దిగాడు. తన శైలికి నప్పే పాత్రను తనే తీర్చిదిద్దుకోవడంతో 'అనగనగా ఒక రాజు'లో అతడికి ఎదురే లేకపోయింది. గోదావరి ప్రాంతంలో ఆడంబరంగా బతికే జమీందారు వారసుడి పాత్రను అణువణువునా ఎక్కించుకుని ఆ పాత్రలో నవీన్ జీవించేయడంతో ప్రేక్షకులకు కావాల్సినంత వినోదం అందుతుంది. యువత మాత్రమే కాక ఫ్యామిలీ ఆడియన్స్ సైతం ఎంజాయ్ చేసేలా వినోదాల వల్లరిగా 'అనగనగా ఒక రాజు' తెరకెక్కింది. కొంచెం ఎమోషనల్ టచ్ కూడా ఉన్న ఈ చిత్రం సంక్రాంతికి పర్ఫెక్ట్ ఎంటర్టైనర్.

'మింగ మెతుకు లేకపోయినా మీసాలకు సంపెంగ నూనె..' సామెతను గుర్తు చేసే పాత్ర 'అనగనగా ఒక రాజు'లో హీరోది. ఇలాంటి టిపికల్ క్యారెక్టర్ నవీన్ చేతికి చిక్కితే అతను చెడుగుడు ఆడకుండా ఎలా ఉంటాడు? కాకపోతే నవీన్ ఇప్పటిదాకా చేసిన సినిమాల్లో తన స్టైల్ చూసి.. గోదావరి భాష-యాసను అతనెంత ఆకళింపు చేసుకుంటాడో అన్న సందేహాలు కలుగుతాయి. కానీ ఆ సందేహాలను పటాపంచలు చేస్తూ ఈజీగా క్యారెక్టర్లో ఒదిగిపోయాడు నవీన్. తొలి సన్నివేశం నుంచే అతడి ఫ్లో మొదలైపోతుంది. జమీందారు వారసుడినంటూ బిల్డప్పులిస్తూ హడావుడి చేస్తూ సాగే తన క్యారెక్టర్ తో త్వరగా కనెక్ట్ అయిపోతాం. ఆ తర్వాత అతడి పెళ్లి ప్రయత్నాలతో కథ మరింత ఊపందుకుంటుంది. హీరోయిన్ని పడేయడానికి అతడు వేసే ప్రణాళికల చుట్టూ నడిచే సీన్లు భలేగా పేలాయి. ఓవైపు ట్రెండీగా అనిపించే సీన్లు.. ఇంకోవైపు నవీన్ పెర్ఫామెన్స్.. మరోవైపు అదిరిపోయే డైలాగులతో ప్రతి సీన్లోనూ ఎంటర్టైన్మెంట్ అదిరిపోతుంది. హీరోకు అంతా అనుకూలంగా సాగిపోతుంటే.. ఇంటర్వెల్ దగ్గర కథలో ఏదో ఒక మలుపు ఉంటుందని.. హీరోకు షాక్ తగులుతుందని అర్థమైపోతుంది. అందుకు తగ్గట్లే ట్విస్ట్ ఉంటుంది. అది బాగా పేలింది.

ఇంటర్వెల్ తర్వాత కూడా 'అనగనగా ఒక రాజు' ఫన్ మూడ్ కొనసాగుతుంది. సన్నివేశాలు మంచి టెంపోతో సాగుతాయి. హీరోయిన్ని పెళ్లి చేసుకోవాలని సెటిలైపోవాలని హీరో అనుకుంటే.. మరింత ఇబ్బందుల్లో పడడంతో కథ రసకందాయంలో పడుతుంది. ఇక తన కష్టాలన్నీ తీర్చుకోవడానికి ప్రెసిడెంటుగా పోటీ చేయాలని హీరో నిర్ణయించుకున్నాక రూరల్ పాలిటిక్స్ చుట్టూ కథ నడుస్తుంది. ఈ దశలో కథనం కొంచెం నెమ్మదిస్తుంది. సన్నివేశాలు కూడా రొటీన్ అనిపిస్తాయి. చాలా సినిమాల్లో చూసిన సీన్లే ఇందులోనూ కనిపిస్తాయి. ఫ్లో కొంచెం దెబ్బ తింటున్న దశలో మళ్లీ నవీన్ అందుకుని కావాల్సిన ఎంటర్టైన్మెంట్ ఇచ్చేస్తాడు. ప్రి క్లైమాక్స్ నుంచి కథ సీరియస్ టర్న్ తీసుకుంటుంది. నవీన్ లో ఇప్పటిదాకా చూడని ఎమోషనల్ యాంగిల్ ఇక్కడ చూస్తాం. అందులోనూ అతను ఆకట్టుకున్నాడు. కొంచెం మెలో డ్రామా ఎక్కువైనట్లు అనిపించినప్పటికీ.. క్లైమాక్స్ ఆకట్టుకుంటుంది. మళ్లీ చివరికి నవ్వులతోనే ప్రేక్షకులను థియేటర్ నుంచి బయటికి పంపిస్తాడు పొలిశెట్టి. సంక్రాంతి సీజన్లో పర్ఫెక్టుగా ఫిట్ అయ్యే కథ కావడం.. నవీన్ పొలిశెట్టి నాన్ స్టాప్ గా ఎంటర్టైన్ చేయడం 'అనగనగా ఒక రాజు'కు అతి పెద్ద బలాలు. కంటెంట్ పరంగా ఈ చిత్రం 'సంక్రాంతి విన్నర్' అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

నటీనటులు: ఎలాంటి సినిమా చేసినా.. అందులో ఎంతమంది ఆర్టిస్టులున్నా ప్రేక్షకుల దృష్టంతా తన మీదే నిలిచేలా చేసుకునే స్పెషల్ టాలెంటు నవీన్ పొలిశెట్టిది. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'లో అనుష్కను సైతం డామినేట్ చేసిన ఘనత తన సొంతం. 'అనగనగా ఒక రాజు'లో అయితే పూర్తిగా అతడి వన్ మ్యాన్ షోను చూడొచ్చు. గోదావరి ప్రాంత మనుషుల ఆహార్యాన్ని.. తీరును.. భాషను యాసను పూర్తిగా ఆకళింపు చేసుకుని రాజు పాత్రలో అతను పెర్ఫామ్ చేసిన తీరుకు ఫిదా అయిపోతాం. నాన్ స్టాప్ ఫన్ తో 'స్టార్ ఎంటర్టైనర్' అని తనకున్న ట్యాగ్ కు పూర్తి న్యాయం చేశాడు నవీన్. కామెడీ ఎంత బ్బాగా చేశాడో.. ఎమోషన్లను కూడా అంతే పండించాడు. హీరోయిన్ మీనాక్షి చౌదరి తన పాత్రలో చక్కగా ఒదిగిపోయింది. అందంగా కనిపిస్తూనే అభినయంతోనూ ఆకట్టుకుంది. రావు రమేష్ చిన్న పాత్రలో ఓకే అనిపించాడు. ఆయనకు స్క్రీన్ టైమ్ తగ్గింది. నెగెటివ్ రోల్ లో తారక్ పొన్నప్ప బాగానే చేశాడు. సహాయ పాత్రల్లో చమ్మక్ చంద్ర.. మహేష్ బాగా చేశారు. సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్ 'బుల్లిరాజు' రేవంత్ బాగా ఎంటర్టైన్ చేశాడు.

సాంకేతిక వర్గం: 'అనగనగా ఒక రాజు'కు సాంకేతిక హంగులు బాగా కుదిరాయి. మిక్కీ జే మేయర్ తన శైలికి భిన్నంగా మంచి ఊపున్న పాటలు ఇచ్చాడు. 'భీమవరం బాల్మా' పాట బాగా పేలింది. మిక్కీ నేపథ్య సంగీతం కూడా ఆకట్టుకుంటుంది. యువరాజ్ ఛాయాగ్రహణం బావుంది. విజువల్స్ సినిమా శైలికి తగ్గట్లు సాగాయి. సితార సంస్థ సంస్థ స్థాయికి తగ్గట్లే ప్రొడక్షన్ వాల్యూస్ ఉన్నాయి. నవీన్ పోలిశెట్టి.. చిన్మయి ఘట్రాజు కలిసి రాసిన స్క్రిప్ట్ సినిమాకు మేజర్ హైలైట్. వీళ్లిద్దరూ స్క్రీన్ ప్లేతో మ్యాజిక్ చేశారు. ఆర్గానిగ్గా వినోదం పండేలా చక్కటి సన్నివేశాలు రాసి వాటిని తెర మీద ఎగ్జిక్యూట్ చేశారు. మారి డైరెక్షన్ కూడా మెప్పించింది.

# నిర్మాతకు కారు.. ఓ ట్విస్ట్ ఇచ్చిన రావిపూడి



మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో అనిల్ రావిపూడి రూపొందించిన 'మన శంకర వరప్రసాద్ గారు' బాక్సాఫీస్ వద్ద పండగ సందడిని ముందే తెచ్చేసింది. సంక్రాంతి సీజన్ కావడంతో ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లను నింపేస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్ర బృందం నిర్వహించిన 'మెగా బ్లాక్‌బస్టర్ థంక్యూ మీట్'లో డైరెక్టర్ అనిల్ రావిపూడి సినిమా వెనుక ఉన్న కొన్ని ఆసక్తికరమైన విషయాలను మీడియాతో పంచుకున్నారు.డైరెక్టర్ అనిల్ రావిపూడి తన సినిమాలతో కేవలం బాక్సాఫీస్ హిట్లు కొట్టడమే కాకుండా, నిర్మాతలతో కూడా చాలా క్లోజ్ రిలేషన్ మెయింటైన్ చేస్తూ ఉంటారు. సాధారణంగా ఒక సినిమా హిట్ అయితే నిర్మాతలు దర్శకులకు ఖరీదైన కార్లను గిఫ్ట్‌గా ఇవ్వడం మనం చూస్తుంటాం. కానీ అనిల్ రావిపూడి మాత్రం ఈసారి ట్రెండ్‌కు భిన్నంగా తన నిర్మాత సాహు గారపాటితో ఒక క్రేజీ 'బెట్'ను కట్టినట్లు సక్సెస్ మీట్‌లో సరదాగా వెల్లడించారు.ఈ సినిమా ఓవర్సీస్ వసూళ్లపై ఉన్న నమ్మకంతో అనిల్ రావిపూడి ఒక వెరైటీ ఛాలెంజ్ విసిరారు. ఒకవేళ ఈ సినిమా ఓవర్సీస్‌లో 1 మిలియన్ డాలర్ల మార్కును అందుకుంటే తానే స్వయంగా నిర్మాతకు ఒక కారు కొని ఇస్తానని అనిల్ రావిపూడి సక్సెస్ మీట్ వేదికగా ప్రకటించారు. అయితే ఇదే ఛాలెంజ్‌లో ఒక ట్విస్ట్ కూడా పెట్టారు. కేవలం నిర్మాతకే కాకుండా తనకు కూడా ఒక భారీ గిఫ్ట్ అందేలా కండిషన్ సెట్ చేశారు.నిర్మాతతో అనిల్ రావిపూడి పెట్టిన కండిషన్ ప్రకారం.. ఒకవేళ సినిమా రేంజ్ పెరిగి ఓవర్సీస్‌లో 4 మిలియన్ డాలర్ల మార్క్ ని దాటితే మాత్రం తనకు ఒక విల్లా కొని ఇవ్వాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఉన్న వసూళ్ల జోరు చూస్తుంటే ఈ మార్కును దాటడం పెద్ద కష్టమేమీ కాదని అనిల్ ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రేజీ బెట్ గురించి విన్న నెటిజన్లు కూడా అనిల్ రావిపూడికి విల్లా రావడం పక్కా అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.వసూళ్ల విషయానికొస్తే, ఈ సినిమా కేవలం 2 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా 120 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసి సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. సంక్రాంతి హవా ఇప్పుడే మొదలైందని, రాబోయే రోజుల్లో ఈ నంబర్స్ ఇంకా పెరుగుతాయని అనిల్ రావిపూడి ఆశాభావం వ్యక్తం చేశారు. తన కెరీర్‌లో ఇది వరుసగా ఆరోసారి 100 కోట్ల క్లబ్‌లో చేరడం విశేషమని ఆయన సంతోషంగా చెప్పుకొచ్చారు.తనపై వచ్చే ట్రోల్స్ గురించి కూడా అనిల్ సక్సెస్ మీట్‌లో చాలా స్పోర్టివ్‌గా స్పందించారు. మీమ్స్ చూస్తూ తాను కూడా హాయిగా నవ్వుకుంటానని, కానీ ప్రేక్షకులకు కావాల్సిన వినోదాన్ని ఇవ్వడమే తన ప్రాధాన్యత అని ఆయన వెల్లడించారు. మెగాస్టార్‌ను వింటేజ్ స్టైల్‌లో చూడాలని కోరుకున్న ఫ్యాన్స్ కోరికను నెరవేర్చగలిగినందుకు తన ఫ్యాన్ బాయ్ హార్ట్ ఎంతో గర్వపడుతోందని అనిల్ రావిపూడి తన మాటల్లో పేర్కొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM